ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -317 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 7 అక్టోబర్ 2025

## స్వచ్ఛాంధ్ర లేకుండా
# స్వర్ణాంధ్ర లేదు

**పారిశుద్ధ్య కార్మికులే నిజమైన దేశభక్తులు**

**స్వచ్ఛతా అవార్డుల ప్రదానం కార్యక్రమంలో చంద్రబాబు**




విజయవాడ,,**అక్టోబర్ 06 ఆంధ్ర ప్రగతి**

స్వచ్ఛత కోరుకునే ప్రతిఒక్కరూ సేవకులని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశుభ్రతకు నిత్యం శ్రమించే పారిశుద్ధ్య కార్మికులే నిజమైన దేశభక్తులని ఆయన తెలిపారు. స్వచ్ఛతను గాంధీజీ దైవంతో పోల్చారని గుర్తు చేశారు. పారిశుద్ధ్య కార్మికుల్ని ఎప్పుడూ చిన్నచూపు చూడొద్దని విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య కార్మికులు లేకపోతే స్వచ్ఛ ఉద్యమం లేదు, స్వచ్ఛ ఆరోగ్యం లేదని చంద్రబాబు నొక్కిచెప్పారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛతా అవార్డుల ప్రదానం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ స్వచ్ఛతను పాటించడంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు అవార్డులు ప్రదానం చేశారు చంద్రబాబు. 69 రాష్ట్రస్థాయి, 1,257 జిల్లాస్థాయి విజేతలకు అవార్డులు అందించారు. మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు, పరిశ్రమలు, స్కూళ్లు, ఆస్పత్రులు, స్వచ్ఛాంధ్ర సంస్థలు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లకు అవార్డులు ఇచ్చారు. మొత్తంగా 21 కేటగిరిల్లో స్వచ్ఛతా అవార్డులను ప్రభుత్వం ప్రదానం చేసింది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు..

మిగతా 2లో...

## సీజేఐపై బూటుతో
# దాడికి యత్నం..

**న్యాయవాది వేషంలో వచ్చి వస్తువు విసిరేందుకు ప్రయత్నించిన వ్యక్తి**



సుప్రీంకోర్టులో సీజేఐ జస్టిస్ గవాయ్‌పై దాడికి విఫలయత్నం

వెంటనే అడ్డుకుని బయటకు తీసుకెళ్లిన భద్రతా సిబ్బంది

ఘటనను తీవ్రంగా ఖండించిన ప్రధాని మోదీ

సంయమనం పాటించిన సీజేఐని ప్రశంసించిన ప్రధాని

దుశ్చర్యపై సుప్రీంకోర్టు న్యాయవాదుల సంఘం తీవ్ర ఆగ్రహం

2లో.

## మావోయిస్టు పార్టీలో కలకలం

**: పొలిట్ బ్యూరోకు అగ్రనేత మల్లోజుల రాజీనామా**



**ఉద్యమాన్ని కాపాడలేకపోయినందుకు క్షమాపణలు**

**అనవసర త్యాగాలకు ముగింపు పలకాలని సూచన**

**పార్టీ అధికార ప్రతినిధి జగన్‌పై విమర్శలు**

న్యూఢిల్లీ,**అక్టోబర్ 06 ఆంధ్ర ప్రగతి**

మావోయిస్టు పార్టీలో పెను ప్రకంపనలు రేగాయి. ఆ పార్టీ అగ్రనేత, పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారు. సాయుధ పోరాటాన్ని విరమించాలని క్యాడర్‌కు పిలుపునిస్తూ ఆయన రాసిన లేఖ ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొన్ని అనివార్య కారణాల వల్ల, ఈ పదవిలో కొనసాగే అర్హత తనకు లేదని భావించి పార్టీని వీడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మిగతాది 2లో...

## పరిశ్రమలు పెట్టే వారికి
# అన్ని రకాల మద్దతు

**హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ అంగీకారం**

**రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ నిర్ణయం**

**సిఎం రేవంత్‌తో పరిశ్రమ ప్రతినిధుల భేటీ**



హైదరాబాద్**అక్టోబర్ 06 ఆంధ్ర ప్రగతి**

తెలంగాణలో పరిశ్రమలు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ ఎలి లిల్లీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. ఈ భేటీకి ఆ సంస్థ అధ్యక్షుడు ప్యాట్రిన్ జాన్సన్, లిల్లీ ఇండియా అధ్యక్షుడు విన్సెలో టుకర్, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ తదితరులు హాజరయ్యారు. హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ ముందుకొచ్చింది.

మిగతాది 2లో...

## రోగనిరోధక వ్యవస్థపై పరిశోధనలకు నోబెల్

**వైద్య శాస్త్రంలో ముగ్గురిని వరించిన నోబెల్ బహుమతి**

**మేరీ ఇ.బ్రున్‌కో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకాగుచీకి ప్రతిష్ఠాత్మక పురస్కారం**

**ఈ నెల 13 వరకు కొనసాగనున్న నోబెల్ బహుమతులు**




న్యూఢిల్లీ,**అక్టోబర్ 06 (రిపబ్లిక్ న్యూస్):**

వైద్య శాస్త్రంలో విశేష కృషి చేసినందుకు గాను ప్రముఖ శాస్త్రవేత్తలు మేరీ ఇ.బ్రున్‌కో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకాగుచీకి అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం లభించింది. మిగతాది 2లో...

# ఉద్యోగులను మోసంచేశారు

**: ప్రభుత్వంపై జగన్ తీవ్ర విమర్శలు**

**ఎన్నికల హామీలను విస్మరించారంటూ తీవ్ర విమర్శలు**

**పీఆర్సీ, ఐఆర్, డీఏ బకాయిల ఊసే లేదని ధ్వజం**



విజయవాడ,,**అక్టోబర్ 06 ఆంధ్ర ప్రగతి**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వారిని నమ్మించి మోసం చేస్తోందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఉద్యోగుల సంక్షేమాన్ని గాలికొదిలేసి, భూ పందేరాలపైనే కేబినెట్ సమావేశాల్లో చర్చిస్తున్నారని ఆరోపించారు. "అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు అవుతున్నా, మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. తీపి మాటలతో అరచేతిలో వైకుంఠం చూపి, ఇప్పుడు వారిని నడిరోడ్డుపై నిలబెట్టారు" అని జగన్ విమర్శించారు. మిగతా 2లో...

## హైకోర్టులో తేల్చుకోండి

**సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట**

**హైకోర్టులో పెండింగ్‌లో ఉండగా విచారించలేం**

**సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ**



## రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడిన
# జస్టిస్ వి.గోపాల గౌడ



**వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం**

**గోపాలగౌడ తీర్పులు చారిత్రాత్మకం**

**చింతామణిలో గౌడ పుస్తకావిష్కరణలో పవన్ కల్యాణ్**



బెంగళూరు**అక్టోబర్ 06 ఆంధ్ర ప్రగతి** సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని మిగతాది 2లో...

# సీజేఐపై బూటుతో దాడికి యత్నం..

న్యూఢిల్లీ,**అక్టోబర్ 06 ఆంధ్ర ప్రగతి**
దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సోమవారం తీవ్ర కలకలం రేగింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ పైకి ఓ వ్యక్తి బూటు విసిరేందుకు యత్నించడం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఘటనను ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన జస్టిస్ గవాయ్‌తో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు.
వివరాల్లోకి వెళితే, సోమవారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా, న్యాయవాది దుస్తుల్లో ఉన్న ఓ వ్యక్తి అనూహ్యంగా ధర్మాసనం వైపు దూసుకొచ్చాడు. సీజేఐ జస్టిస్ గవాయ్‌పైకి తన పాదరక్షను విసిరేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకుని కోర్టు హాలు నుంచి బయటకు తీసుకెళ్లారు. ఆ సమయంలో ఆ వ్యక్తి 'సనాతన ధర్మం' గురించి




నినాదాలు చేసినట్లు సమాచారం. ఈ అనూహ్య ఘటనతో విచారణకు కొద్దిసేపు అంతరాయం కలిగినా, సీజేఐ జస్టిస్ గవాయ్ ఏమాత్రం చలించలేదు. "ఇలాంటి వాటివల్ల మన ఏకాగ్రత దెబ్బతినకూడదు. మేం చలించం. ఇవి నన్ను ప్రభావితం చేయలేవు" అని వ్యాఖ్యానించి విచారణను కొనసాగించారు. ఆ తర్వాత, దాడికి యత్నించిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, ఆ విషయాన్ని విస్మరించాలని ఆయన సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. "సుప్రీంకోర్టులో సీజేఐ జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడి ప్రతి భారతీయుడినీ ఆగ్రహానికి గురిచేసింది. ఇలాంటి నీచమైన చర్యలకు మన సమాజంలో చోటు లేదు. ఇది తీవ్రంగా ఖండించదగింది" అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ జస్టిస్ గవాయ్ ప్రదర్శించిన సంయమనాన్ని ప్రశంసించారు. ఇది న్యాయ విలువల పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తోందని అభినందించారు. మరోవైపు, ఈ దుశ్చర్యను సుప్రీంకోర్టు అడ్వొకేట్స్-ఆన్-రికార్డ్ అసోసియేషన్ (స్కోరా) ఏకగ్రీవ తీర్మానంతో ఖండించింది. న్యాయవాద వృత్తికే అవమానకరమైన ఈ చర్య, న్యాయస్థానం గౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది.

# పరిశ్రమలు పెట్టే వారికి అన్ని రకాల మద్దతు

(మొదటి పేజి తరువాయి)
రూ.9 వేల కోట్లతో ఎ÷-లాంటు, క్వాలిటీ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థను సీఎం అభినందించారు. ఫార్మా పాలసీని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని.. అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని.. ఫార్మాకు సంబంధించిన ప్రముఖులు ఆ యూనివర్సిటీ బోర్డు మెంబర్స్‌గా ఉన్నారని సీఎం వివరించారు. తెలంగాణ మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలిలిల్లీ కంపెనీ దేశంలోనే మొదటి సారిగా తమ మాన్యుఫాక్షరింగ్ యూనిట్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఈ యూనిట్ ఏర్పాటుకు ఒక బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో ఎలిలిల్లీ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలిలిల్లీ కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. సీఎంతో పాటు ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎలిలిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. చర్చల అనంతరం ఎలిలిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ



పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్షరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమైందని కంపెనీ ప్రకటించింది. ఇక్కడి నుంచే దేశంలో ఉన్న ఎలిలిల్లీ కాంట్రాక్ మాన్యుఫాక్షరింగ్ నెట్వర్క్ సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందించనుంది. కొత్త హబ్ ఏర్పాటుతో మన రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అమెరికాకు చెందిన ఎలిలిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనుంది. ప్రధానంగా డయాబెటిస్, ఓబెసిటీ, ఆల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది.
ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలిలిల్లీ కంపెనీ కార్యకలాపాలు ఉన్నాయి. హైదరాబాద్ లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలోనే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా ఎల్ లిల్లీ కంపెనీ బారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇదొక గర్వ కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్ధతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మ హబ్గా పేరొందిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరా గాంధీ హైదరాబాద్‌కు ఐడీపీఎల్ తీసుకు వచ్చినప్పటి నుంచి ఫార్మా రంగం విస్తరించిందని అన్నారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో 40 వాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు.

# హైకోర్టులో తేల్చుకోండి

న్యూఢిల్లీ,**అక్టోబర్ 06 ఆంధ్ర ప్రగతి** సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ దవే, అభిషేక్ సింఘ్వీ, ఏడీఎన్ రావు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్ తరఫు న్యాయవాదిని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ పేర్కొన్నారు.

హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసిందివసంది. దీంతో బీసీల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ లభించింది. అంతేగాకుండా బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ని విచారించడానికి నిరాకరించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాదులు తెలిపారు. హైకోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నందున... విచారణకు స్వీకరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలా జోక్యం చేసుకుంటుందని ప్రశ్నించింది ధర్మాసనం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో నెంబర్- 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో సోమవారం విచారణ జరిగింది. ఈ విచారణకు స్వయంగా తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. వీరు సీనియర్ న్యాయవాదులతో ఆదివారం నుంచి మంతనాలు జరిపారు. ప్రభుత్వ వాదనలను గట్టిగా వినిపించాలని కోరారు. దీంతో ఇక ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లేందుకు దాదాపుగా మార్గం సుగమమయ్యిందని భావిస్తున్నారు.

## తీర్పు శుభ పరిణామం

సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును న్యాయస్థానం కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నాం.. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం.. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది.. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం.. 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరితో ఉన్నాం.. ఈ రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం.. మా నిర్ణయానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. సుప్రీం తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం అభిషేక్ మనుసింఘ్వి వాదనలు గట్టిగా వినిపించారన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడిన జస్టిస్ వి.గోపాల గౌడ

(మొదటి పేజి తరువాయి)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు. గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. పవన్‌ని చూడటానికి అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భగా పవన్ మాట్లాడుతూ...పదవిలో ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ




చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పుకొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గౌపాలగౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. 'రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాలగౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశర చేశారు. రైతులు, పర్యావరణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. నేను గతంలో ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారు. కులం, సామాజిక కట్టుబాట్లను దాటి దేశ ప్రయోజనాల కోసం ముందుకెళ్లాలని గోపాలగౌడ చెప్పారు. పెన్నా పరివాహక ప్రాంతం విస్తారంగా చెరువులు ఉన్నా... ఇప్పుడు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. కోలార్, చిక్ బల్లాపూర్ ప్రాంతాల్లో ఇప్పుడు నీటిసమస్య ఉంది. ఈ సమస్యని పరిష్కరించడానికి ఏపీ నుంచి సహకారం అందిస్తాం. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని.. ఎన్నో కీలక కేసుల్లో ఆయన ఇచ్చిన తీర్పులు చరిత్రాత్మకమని గుర్తుచేశారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడేవారి పక్షాన నిలిచారని.. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడినా అడ్డుకున్నారని తెలిపారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో జస్టిస్ గోపాల గౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని.. 2019లో తాను ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు.

# రోగనిరోధక వ్యవస్థపై పరిశోధనలకు నోబెల్

(మొదటి పేజి తరువాయి)
వైద్య విభాగంతో ప్రారంభమైన నోబెల్ పురస్కారాల ప్రకటనలు ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగుతాయి. మానవ శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ తన సొంత అవయవాలపై దాడి చేయకుండా ఎలా నిరోధించబడుతుందనే రహస్యాన్ని ఛేదించినందుకు గాను వీరికి ఈ పురస్కారం లభించింది. వీరి పరిశోధనలు పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్ అనే విధానంపై దృష్టి సారించాయి. దీని ద్వారా నియంత్రిత టీ కణాలుగా పేర్కొనబడే ప్రత్యేక రోగనిరోధక కణాలు ఆటోఇమ్యూన్ వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షించే సంరక్షకులుగా ఎలా పనిచేస్తాయో వారు తమ పరిశోధనలు గుర్తించారు.

# మావోయిస్టు పార్టీలో కలకలం

(మొదటి పేజి తరువాయి)
ఈ మేరకు పార్టీ క్యాడర్‌ను ఉద్దేశించి ఆయన ఓ లేఖ విడుదల చేశారు. పార్టీ ఇప్పటివరకు అనుసరించిన పంథా పూర్తిగా తప్పని, దీనివల్ల ఉద్యమం తీవ్రంగా నష్టపోయిందని అంగీకరించారు. ఉద్యమాన్ని ఓటమి పాలుకాకుండా కాపాడలేకపోయినందుకు తాను క్షమాపణలు కోరుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. జరిగిన తప్పుల నుంచి గుణపాఠాలు నేర్చుకోవడం ఒక టీకా లాంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయుధాలు వీడాలనే నిర్ణయంపై పార్టీలో అంతర్గతంగా చర్చ జరిగిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి జీవించి ఉన్నప్పుడే ఈ అంశంపై చర్చ జరిగిందని గుర్తుచేశారు. ఈ విషయంలో పార్టీ అధికార ప్రతినిధి జగన్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. ప్రస్తుత ఫాసిస్టు పరిస్థితుల్లో సాయుధ పోరాటం ద్వారా లక్ష్యాన్ని చేరుకోలేమని స్పష్టం చేశారు. అనవసర త్యాగాలకు ఇకనైనా ముగింపు పలికి, పార్టీ క్యాడర్‌ను కాపాడుకోవాలని ఆయన హితవు పలికారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని క్యాడర్‌కు ఆయన సూచించారు.

# ఉద్యోగులను మోసంచేశారు

(మొదటి పేజి తరువాయి)
అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామన్న మధ్యంతర భృతి (ఐఆర్) ఊసే లేదని, మెరుగైన పీఆర్సీ ఇస్తామని చెప్పి ఇప్పుడు ఆ ప్రస్తావనే తీసుకురావడం లేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో వారం రోజుల్లోనే ఐఆర్ ప్రకటించడమే కాకుండా, పీఆర్సీ కమిషన్‌ను కూడా నియమించామని గుర్తుచేశారు. కానీ, ఈ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పీఆర్సీ ఛైర్మన్‌ను తొలగించి, ఉద్యోగులకు జీతాలు పెరగకుండా అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన నాలుగు డీఏలు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని, పండుగలకు కూడా బకాయిలు చెల్లించకపోవడంతో వారు నిరాశకు గురవుతున్నారని జగన్ పేర్కొన్నారు. సీపీఎస్/జీపీఎస్‌పై ఆమోదయోగ్యమైన పరిష్కారం అని చెప్పి, అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా సమీక్ష జరపలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన జీపీఎస్ విధానాన్నే ఇప్పుడు కేంద్రంతో పాటు పలు రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని తెలిపారు.
ఉద్యోగులకు పీఆర్సీ బకాయిలు, డీఏలు, జీపీఎఫ్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటి వాటి కింద ప్రభుత్వం సుమారు రూ.31 వేల కోట్లు బకాయి పడిందని జగన్ ఆరోపించారు. ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఏ తేదీన జీతాలు వస్తాయో తెలియని దుస్థితికి ఉద్యోగులను నెట్టారని అన్నారు. తమ హయాంలో కరోనా సంక్షోభంలోనూ సకాలంలో జీతాలు ఇచ్చామన్నారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల విషయంలోనూ ఈ ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తోందని జగన్ విమర్శించారు. తమ ప్రభుత్వం 10,117 మంది కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రారంభిస్తే, ఈ ప్రభుత్వం దానిని నిలిపివేసి వారి జీవితాలతో చెలగాటమాడుతోందని అన్నారు. దళారీ వ్యవస్థను నిర్మూలించేందుకు తాము తీసుకొచ్చిన ఆప్కాస్‌ను రద్దు చేసి, మళ్లీ పాత దోపిడీ విధానాన్ని తెస్తున్నారని మండిపడ్డారు. వాలంటీర్లకు రూ.10 వేల గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇచ్చి, కుట్రపూరితంగా వారిని రోడ్డున పడేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఈహెచ్ఎస్ వాటాను కూడా ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఆసుపత్రుల్లో వైద్యం అందడం లేదని, ఇది అత్యంత దుర్మార్గమని ఆయన పేర్కొన్నారు.

# స్వచ్ఛాంధ్ర లేకుండా స్వర్ణాంధ్ర లేదు

(మొదటి పేజి తరువాయి)
పరిశుభ్రంగా ఉంటే మనం ఆ పరిసర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండదని చంద్రబాబు పేర్కొన్నారు. కానీ కార్మికులు మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని చెప్పారు. అందుకే వారంటే తనకు చాలా గౌరవమని స్పష్టం చేశారు. అనంతరం చంద్రబాబు వారికి చేతులెత్తి నమస్కారం చేశారు. మొదటిసారి తాను ముఖ్యమంత్రి అయినప్పుడు పచ్చదనం పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని గుర్తు చేశారు. స్వచ్ఛభారత్ ఏ విధంగా ఉండాలనే దానిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కమిటీ ఏర్పాటు చేశారని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి



నారాయణపై సీఎం చంద్రబాబు ప్రశంసలు కురిపించారు. కంగ్రాట్స్ నారాయణ అంటూ సభాముఖంగా అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో పేరుకుపోయిన 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ఏడాదిలోనే మొత్తం క్లీన్ చేసినందుకు మంత్రి నారాయణకు, మున్సిపల్ శాఖకు అభినందనలంటూ వ్యాఖ్యానించారు. గతేడాది అక్టోబర్ 2కు రాష్ట్రంలో 85 లక్షల టన్నుల లెగసీ వేస్ట్ పేరుకుపోయి ఉందని గుర్తుచేశారు. ఏం చేస్తారో తెలియదు.. కానీ వచ్చే అక్టోబర్ 2కు మాత్రం చెత్త పూర్తిగా ఎత్తేయాల్సిందే.. ఎలా ఊడుస్తారో ఊడ్చుకోమన్నానని చెప్పినట్లు చంద్రబాబు గుర్తుచేశారు. దృఢ సంకల్పంతో పనిచేసిన నారాయణకు అభినందనలు అంటూ.. ప్రశంసలు కురిపించారు. ఈ అక్టోబర్ 2 కంటే 15 రోజుల ముందుగానే మంత్రి నారాయణ ఆధ్వర్యంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ చెత్తను విజయవంతంగా తొలగించారని సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, కొలుసు పార్థసారథి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, పీసీబీ ఛైర్మన్ కృష్ణయ్య, పలువురు ఉన్నతాధికారులు, తదితరులు హాజరయ్యారు. స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్ర లక్ష్యాల్లో ఉత్తమ పనితీరు కనపరిచిన సంస్థలు, వ్యక్తులు, ప్రభుత్వ శాఖలకు విజయవాడలో స్వచ్ఛాంధ్ర అవార్డుల కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ స్వచ్ఛతను పాటించటంలో అగ్రస్థానంలో ఉన్న మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీలకు సీఎం అవార్డులు ప్రదానం చేశారు. 21 కేటగిరీల్లో రాష్ట్రస్థాయిలో 69 అవార్డులు, జిల్లా స్థాయిలో 1,257 అవార్డులు విజేతలకు అందించారు. స్వచ్ఛ మున్సిపాల్టీలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ స్కూల్స్, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమల కేటగిరీల్లో అవార్డులు ఇచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర అవార్డులకు గానూ రాష్ట్ర స్థాయిలో 6 మున్సిపాలిటీలు, 6 గ్రామ పంచాయతీలు అవార్డులు అందుకున్నాయి. మంగళగిరి -తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్, తాడిపత్రి, బొబ్బిలి, పలమనేరు, ఆత్మకూరు, కుప్పం మున్సిపాలిటీలు సీఎం చేతుల మీదుగా అవార్డులు పొందాయి. స్వచ్ఛ గ్రామ పంచాయితీలుగా ఎంపికైన అనకాపల్లి జిల్లా చౌడువాడ, ప్రకాశం జిల్లా ఆర్ఎల్ పురం, కోనసీమలోని లోల్ల, కృష్ణా జిల్లాలోని చల్లపల్లి, కడప జిల్లాలోని చెన్నూరు, చిత్తూరు జిల్లాలోని కనమకులపల్లె సీఎం చేతుల మీదుగా అవార్డులు అందుకున్నాయి. స్వచ్ఛతకు పెద్దపీట వేసిన పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, స్వయం సహాయక సంఘాలకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు అవార్డులు అందించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

మంగళవారం 7 అక్టోబర్ 2025

## కొత్తూరు సుబ్బరాయుని దర్శించుకున్న ఎన్ఆర్ఇజిఎస్ డిస్టిక్ పిడి సూర్యనారాయణ ..!



**ఆంధ్ర ప్రగతి ఎస్.కొత్తూరు. అక్టోబర్ 05.** ప్రముఖ శైవక్షేత్రం నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ఎన్ఆర్ఇజిఎస్ డిస్టిక్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యనారాయణ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో యం.రామకృష్ణ, ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, నారాయణ స్వామి ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపం నందు డిస్టిక్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యనారాయణ కి స్వామివారి కంకణ ధారణ, పూలమాలలు, శాలువలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి, ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, టిడిపి నాయకులు పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వరునికి వెండి పుష్ప మాల వితరణ..!

**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**



**ఆంధ్ర ప్రగతి ఎస్.కొత్తూరు. అక్టోబర్ 05.** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్. కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి వెండి పుష్పమాల భక్తులు ఆదివారం వితరణ చేసినట్లు ఆలయ ఈవో యం. రామక్రిష్ణ తెలిపారు. గుంటూరు జిల్లా, పిడుగురాళ్ళకు చెందిన కీర్తిశేషులు చిమట పోతురాజు జ్ఞాపకార్థం కుమారుడు రామక్రిష్ణ, కోడలు లక్ష్మీ లు వారికి స్వామి వారు ఇంటి ఇలవేల్పు కావడంతో 260 గ్రాముల వెండి పుష్పమాలను ఆలయ అధికార సిబ్బందికి ఇచ్చినట్లు ఈవో తెలిపారు. దాతలైన భక్తులకు స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి కంకణ ధారణ, పూలమాలలు, ప్రసాదం వితరణ చేశారు.

## శ్రీ కొత్తూరులో ఉమ్మడి జిల్లాల జడ్జి శేషాద్రి దంపతులు ప్రత్యేక పూజలు..!

ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ.

ఆలయ ఈవో యం. రామక్రిష్ణ.



**ఆంధ్ర ప్రగతి ఎస్.కొత్తూరు. అక్టోబర్ 06.** ప్రముఖ శైవక్షేత్రం నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో ఉమ్మడి జిల్లాల జడ్జి శేషాద్రి దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో యం.రామకృష్ణ, ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, నారాయణ స్వామి ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపం నందు జడ్జి శేషాద్రి దంపతులకు స్వామివారి కంకణ ధారణ, పూలమాలలు, శాలువలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి, ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన కామినేని పల్లె టిడిపి నేతలు.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల అక్టోబర్ 06:** సిరివెళ్ల మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం లబ్ధిదారులకు టిడిపి నేతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సిరిగిరి రాంభూపాల్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ బ్రదర్ లక్క అనిల్ కుమార్ మాట్లాడుతూ.. ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు కామినేని పల్లి గ్రామ ప్రజలకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని సిరిగిరి రాంభూపాల్ రెడ్డి తెలిపారు. రేషన్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి స్మార్ట్ రీసన్ కార్డులు అందుతాయి అని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్మార్ట్ రేషన్ కార్డులను స్కాన్ చేసిన తర్వాత లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో, సిరిగిరి రాంభూపాల్ రెడ్డి, బ్రదర్ లక్క అనిల్ కుమార్.

# పిజిఆర్ఎస్ దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించండి.

### పిజిఆర్ఎస్‌కు 222 దరఖాస్తులు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 06:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీతకాల పరిమితిలోగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో డిఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొని అర్జీలు స్వీకరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించిన ప్రతి అర్జీని జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న అంశాలను కూలంకషంగా పరిశీలించి, సరైన రీతిలో పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాల్సిన 2,017, రీ ఓపెన్ అయిన దరఖాస్తులు 539 ఉన్నాయని గడువు ముగిసే వరకు వేచి చూడకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ఫీడ్బ్యాక్ స్వీకరణ తక్కువ శాతం ఉందని వేగవంతం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత మండల తహసీల్దారులను ఆదేశించారు. అన్ని సంక్షేమ హాస్టళ్ళు, స్త్రీ శిశు సంరక్షణ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత క్షేత్రాధికారులు తనిఖీలు నిర్వహించి సంబంధిత ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్ళలో తనిఖీలు నిర్వహిస్తూ లోపాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు:
1)గోస్పాడు మండలం, ఎం.చింతకుంట్ల గ్రామానికి చెందిన చింతకుంట్ల వెంకటేశ్వర్లకు సర్వే నెం.247, 232లో ఉన్న ఒక సెంటు భూమిని గత కొన్ని సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నానని సదరు భూమిని ఆన్లైన్ లో ఎక్కించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. 2)ఆళ్లగడ్డ మండలం, జి.జంబులదిన్నె గ్రామానికి చెందిన బి.శ్రీరామ్ కు సర్వే నెం.328/ఎ2లో రెండు ఎకరాలు, సర్వే నెం.328/బి2లో 0.40 ఎకరాలు సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు, కానీ ఆన్లైన్ లో 2.20 ఎకరాలు మాత్రమే చూపుతోందని అందుకు తగు చర్యలు తీసుకోవాలని అర్జీ సమర్పించారు. 3)పాణ్యం మండలం ఎస్సీ కాలనీకి చెందిన నెరవాటి పుల్లమ్మ తన భర్త అనారోగ్యంతో మృతి చెందారని వారి జీవనోపాధి కోసం వితంతు పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 222 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించారు. అన్ని అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ డిఆర్ఓ జారీ చేసారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై దాడిని ఖండిస్తున్నాము.

**-జాతీయ మానవ హక్కుల సంఘం.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 06:** సనాతన ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడారని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ గారిపై చెప్పు విసేరేందుకు ప్రయత్నించిన మతోన్మాద న్యాయవాది కిషోర్ పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని నేషనల్ చైర్మన్ ఆర్ కంబగిరి స్వామి, జాతీయ మానవ హక్కుల పరిరక్షణ మండలి సంస్థ ఆర్ కె కంబగిరి స్వామి డిమాండ్ చేశారు. ఈ దుర్మార్గమైన ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలపాలని పిలుపు ఇచ్చారు. ప్రజాస్వామ్య దేశంలో స్వేచ్ఛ గా తమ అభిప్రాయాలు చెప్పుకునే అవకాశం కూడా లేకపోవడం బాధాకరం. అత్యున్నత పదవులో ఉన్నవారికే ఇలాంటి అవమానాలు జరిగే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటీ? సనాతన ధర్మం పేరుతో కులవ్యవస్థను పెంచేందుకు మనువాద మతోన్మాద శక్తులు ప్రయత్నిస్తున్నాయి. ఆ దుర్మార్గమైన ఆలోచన తోనే ఇలాంటి దాడులు ప్రత్యక్షం గా పరోక్షంగా జరుగుతున్నాయి. పాలక ప్రభుత్వాలు ఇలాంటి వాటిని అరికట్టే ప్రయత్నం చెయ్యకపోగా ముద్దాయిలపై కేసులు నమోదు చేసి శిక్షించడం లేదు. వారిని కాపాడేందుకు ప్రయత్నం చెయ్యడం వలనే ఇలాంటి దుర్మార్గాలు పెరుగుతున్నాయి.

అత్యున్నత పదవిలో ఉన్న సుప్రీం కోర్టు గవాయ్ పై చెప్పు తో దాడి చేసేందుకు ప్రయత్నం చేసిన మతోన్మాది కిషోర్ పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని మరియు నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ ని కోరారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఎడ్యుకేషనల్ రాష్ట్ర వైస్ చైర్మన్ అయ్యన్న ఉమెన్ సెల్ నంద్యాల జిల్లా వైస్ చైర్మన్ సుజాత మరియు బేతంచర్ల మండల చైర్మన్లు వాలంటరీస్ పాల్గొన్నారు.

## శానిటేషన్ కార్మికుల మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 06:** నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి మరియు మెడికల్ కళాశాలలో పనిచేసే శానిటేషన్ కార్మికులకు మూడు నెలల వేతనాలు ఇవ్వాలని కోరుతూ ఈరోజు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని డిఆర్ఓ కి వినతి పత్రం అలాగే నంద్యాల జిల్లా ఎస్పీ కార్యాలయం లోని స్పందన కార్యక్రమంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి బాల వెంకట్ సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ప్రసాద్ లు మాట్లాడుతూ..నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ కళాశాలలో దాదాపు 80 మంది శానిటేషన్ శానిటేషన్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారాని 18, 20 సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు. చైతన్య జ్యోతి సంబంధించిన కాంట్రాక్టు బాలనాగిరెడ్డి అనే కాంట్రాక్టర్ అనగా 30 /9 /20 25 తేదీ నాటికి కాంట్రాక్టు పూర్తి అయింది అయితే గత మూడు నెలలుగా వేతనాలు కార్మికులకు ఇవ్వకుండా అదిగో ఇస్తాం ఇదిగో ఇస్తామని మభ్యపెడుతూ మమ్మల్ని మోసం చేసే పద్ధతిలో ఉందని కార్మికులు ఎవరన్నా ఫోన్ చేసి జీతాలు అడిగితే కార్మికులను బెదిరిస్తూ నా నా బూతులు తిడుతూ నువ్వు ఎవరివైనా నాకు ఫోన్ చేసి అడగడానికి తమాషాలు చేస్తున్నావా అనే పద్ధతిలో కార్మికులను నికులను బెదిరిస్తూ ఉన్నాడు అని గత మూడు నెలల నుంచి అనేక సందర్భాల్లో హాస్పటల్ సూపర్డెంట్ మరియు మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ కి వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా వారు కూడా అదిగో ఇస్తాను ఇదిగో ఇస్తామని మభ్యపెడుతూ కార్మికులను మోసం చేస్తూ టెండర్ పూర్తి అయిన తర్వాత మా దగ్గర డబ్బులు లేవు మేము వేతనాలు ఇవ్వలేము అనే పద్ధతిలో మాట్లాడుతూ కార్మికులను బెదిరిస్తున్నారనీ గతంలో హాస్పిటల్ సూపర్డెంట్ కి అనేకమార్లు వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా కాంట్రాక్టు ఏజెంట్ గా ఉన్న వెంకటేశ్వర్ రెడ్డితో వారానికి ఇస్తాము 10 రోజులకి ఇస్తా మని కార్మికులను మోసం చేసి ఈ రోజు మా వేతనాలు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నా డనీ, వేతనాలు కార్మికులకు వెంటనే ఇవ్వకుంటే సిఐటియు శానిటేషన్ కార్మికులను కలుపుకొని ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులను ఫాతిమా మహేష్ రాజమ్మ వెంకటేశ్వరమ్మ రమణమ్మ సులోచన సునీత హరిప్రియ మంగమ్మ లీలావతి తోపాటు మెడికల్ కళాశాల మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో విషాదం...

**ఇంజక్షన్ ఇచ్చిన కొద్ది సేపటికే మృతి. -డాక్టర్ల నిర్లక్ష్యంపై ప్రజల ఆవేదన.**



నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి సూపెరడెంట్ ఆఫీస్ దగ్గర మృతిడి బంధువులు ఆందోళన

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 06:** కొలిమిగుండ్ల మండలం చెన్నంపల్లె గ్రామానికి చెందిన రమణ కాలిమీద రాయి పడడంతో గాయపడి నాలుగు రోజుల క్రితం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేరాడు. వైద్యులు సోమవారం శస్త్రచికిత్స చేయాలని తెలిపారు. అయితే సోమవారం నాడు నర్సు ఇంజక్షన్ ఇచ్చిన కొద్ది సేపటికే రమణ ప్రాణం కోల్పోయాడు. ఇంజక్షన్ ఇచ్చిన వెంటనే శరీరం గట్టిపడి శ్వాస ఆగిపోయిందని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో ఆసుపత్రి ప్రాంగణంలో ఉద్రిక్తత నెలకొంది. బంధువులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ డాక్టర్ల నిర్లక్ష్యమే రమణ మరణానికి కారణమని ఆరోపిస్తున్నారు. సాధారణ రోగులు కూడా భయాందోళనకు గురవుతున్నారు.

ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలపై ప్రశ్నలు లేవనెత్తుతూ .. “చికిత్స కోసం వెళ్లిన ప్రాణం అక్కడే పోతే%ా% ప్రజలు ఎక్కడికి వెళ్ళాలి” అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై ఆసుపత్రి అధికారులు విచారణ ప్రారంభించినట్లు సమాచారం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# చెత్త కుప్పలు లేని జిల్లాగా తీర్చిదిద్దండి.

**సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను క్రమంగా నిషేధించాలి.**

**ద్రవ, ఘన వ్యర్థాల సమర్థ నిర్వహణకు శ్రీకారం చుట్టండి.**

**ఇంట్లో చెత్తతో మనమే కంపోస్ట్ తయారు చేసుకోవాలి.**

**165 గ్రామాల్లో భూగర్భ జలాల మట్టాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టండి.**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 06:** స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లాను శుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సత్సంకల్పంతో పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. సోమవారం పీజీఆర్ఎస్ హాల్లో స్వచ్ఛ ఆంధ్రా అవార్డ్స్%-%2025 జిల్లా స్థాయి బహుమతుల ప్రధాన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, డీపీవో లలితాబాయి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డోన్ మున్సిపల్ చైర్పర్సన్ రాజేష్, నంద్యాల ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తక్ అహ్మద్ తో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి. రాజకుమారి మాట్లాడుతూ రాబోయే మూడు నెలల్లో నంద్యాల జిల్లాలో ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దే దిశగా ప్రతి ఒక్కరూ చురుకుగా పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొనాలని తీర్మానించారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వ్యాపార ప్రదేశాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని క్రమంగా అమలు చేసి, తరువాత దాన్ని జిల్లా వ్యాప్తంగా విస్తరించాలని రెండవ తీర్మానంగా నిర్ణయించారు. ద్రవ, ఘన వ్యర్థాలను వేరుగా వర్గీకరించేందుకు శ్రీకారం చుట్టాలని మూడవ తీర్మానంగా నిర్ణయించారు. జిల్లాలోని మెప్మా మరియు డీఆర్డీఏ ఆధ్వర్యంలోని మహిళా స్వచ్ఛంద సమూహాల ద్వారా ఇంట్లోనే చెత్తతో కంపోస్ట్ తయారీని ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టాలని నాలుగో తీర్మానం, నీటి మట్టాలు తగ్గిపోయిన 165 గ్రామాల్లో భూగర్భ జలాలను పునరుద్ధరించేందుకు ప్రత్యేక రీచార్జ్ నిర్మాణాలు చేపట్టాలని ఐదవ తీర్మానంగా సూచించారు.

జిల్లాలో పారిశుద్ధ్య కార్యక్రమాల్లో జిల్లా స్థాయి అవార్డులు సాధించిన సంస్థలు రాష్ట్రస్థాయి అవార్డులను లక్ష్యంగా పెట్టుకుని మరింత కృషి చేయాలని కలెక్టర్ కోరారు. రాష్ట్రాన్ని స్థిరమైన, సుస్థిరమైన, ఆరోగ్యకరమైన స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆమె గుర్తుచేశారు. ఇందులో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంగా నిర్వహిస్తూ ప్రజల్లో పరిశుభ్రత పట్ల అవగాహన పెంచుతున్నామని తెలిపారు. ప్రతి కుటుంబం తమ ఇళ్లను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు చెత్తను రోడ్లపై లేదా డ్రైన్లలో వేయకుండా సామాజిక ప్రదేశాల్లో స్వచ్ఛత పాటించాలని సూచించారు. నంద్యాల జిల్లాలో 24 పర్యాటక కేంద్రాలు ఉన్నందున వాటిని పరిశుభ్రంగా ఉంచి పర్యాటకులకు ఆహ్లాదకర అనుభవం కలిగించేందుకు కృషి చేయాలని చెప్పారు. అదేవిధంగా స్మశాన వాటికల అభివృద్ధికి, వాటికి సరైన రహదారులు ఏర్పాటుకు కూడా చర్యలు చేపడతామని తెలిపారు. నంద్యాల మున్సిపల్ డంపింగ్ యార్డ్ 17 ఎకరాల్లో విస్తరించి ఉందని, ఇటీవల కాలంలో 6 వేల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించి 520 మొక్కలను నాటినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం, స్వచ్ఛ ఆంధ్రా అవార్డ్స్%-%2025 లో రాష్ట్ర స్థాయిలో "మన ఊరు %-% మన గుడి %-% మన బాధ్యత" స్వచ్ఛంద సంస్థ అవార్డు లభించిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే, జిల్లాలో వివిధ విభాగాల్లో మొత్తం 51 అవార్డులు సాధించిన నిర్వాహకులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన మేమెంటోలు, సర్టిఫికెట్లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేసి, వారిని శాలువాలతో సత్కరించారు. జిల్లా స్థాయిలో అవార్డులు పొందిన సంస్థలు, విభాగాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్స్ (5): జూపాడుబంగ్లా, పాణ్యం, కోయిలకుంట్ల, బనగానపల్లి, ఉయ్యాలవాడ మండలాలు.

స్వచ్ఛత ఎన్జీవోలు (2): మహమ్మద్ రఫీ సోషల్ ఎన్జీవో, నంద్యాల నవనిర్మాణ సమితి.

స్వచ్ఛత బెస్ట్ వారియర్స్ (5): నంద్యాల, డోన్, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు మున్సిపాలిటీలు.

స్వచ్ఛ అంగన్వాడీలు (5): బండి ఆత్మకూరు, బొల్లవరం, చిన్నవంగలి, కాకనూరు, యాలూరు.

స్వచ్ఛ బస్ స్టేషన్: కోయిలకుంట్ల.

స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాలు (3): నీటి యాజమాన్య సంస్థ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం నంద్యాల, జలవనరుల శాఖ నంద్యాల.

స్వచ్ఛ గ్రామపంచాయతీలు (5): బనగానపల్లి, కోయిలకుంట్ల, కౌలూరు, పాండురంగాపురం, పాణ్యం.

స్వచ్ఛ ఆసుపత్రులు (3): బనగానపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, డోన్ ఏరియా ఆసుపత్రి, గవర్నమెంట్ అర్బన్ డెవలప్మెంట్ ఆసుపత్రి బనగానపల్లి.

స్వచ్ఛ హాస్టల్స్ (4): సోషల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్ జూపాడుబంగ్లా, ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహం గడివేముల, పోస్ట్ మెట్రిక్ బాలుర వసతిగృహం నంద్యాల, జిటిడబ్ల్యూ ఆశ్రమ పాఠశాల బాలికల హాస్టల్ సున్నిపెంట.

స్వచ్ఛ పరిశ్రమలు (2): జయ జ్యోతి సిమెంట్ బనగానపల్లి, అగ్రి సోల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఉడుములపాడు (డోన్).

స్వచ్ఛ పరిశ్రమలు (3): ప్రేసీ ఫాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ బేతంచర్ల, నీలకంఠేశ్వర సీడ్ కార్పొరేషన్ చాబోలు, ఓం దుర్గా రైస్ మిల్ నందిపల్లె.

స్వచ్ఛ మున్సిపాలిటీ: నంద్యాల.

స్వచ్ఛ రెసిడెన్షియల్ స్కూల్: ఏపీ ఎస్డబ్ల్యూ ఆర్ఎస్ బాయ్స్ జూపాడుబంగ్లా.

స్వచ్ఛ రైతు బజార్: బనగానపల్లి రైతు బజార్.

స్వచ్ఛ పాఠశాలలు (5): మండల ప్రజా పరిషత్ ఎస్టీ స్కూల్ ఉమ్మాయిపల్లి, మండల ప్రజా పరిషత్ స్కూల్ దుద్యాల, పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ స్కూల్ కొణిదెల, ఏపీ మోడల్ స్కూల్ రుద్రవరం, జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ కోయిలకుంట్ల.

స్వచ్ఛ విలేజ్ ఆర్గనైజేషన్లు (5): బన్నూరు, బుక్కాపురం, ఉంగరానికుండ్ల, సిరివెళ్ల, వడ్లరామాపురం. అనంతరం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వచ్ఛాంధ్ర సాధన కోసం కృషి చేసిన వారికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేస్తున్న రాష్ట్ర స్థాయి స్వచ్ఛ ఆంధ్రా అవార్డ్స్ - 2025 ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించారు.

## బెలుం గుహల పరిసరాల్లో ఉన్న మైనింగ్ ప్రాంతాలను పరిశీలించిన జనసేన పార్టీ నాయకులు.








**ఆంధ్ర ప్రగతి కొలిమిగుండ్ల అక్టోబర్ 06:** కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామ పరిసరాల్లో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బెలుం గుహల ను బనగానపల్లె నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు భాస్కర్ సందర్శించడం జరిగింది. అలాగే బెలుం గుహల చుట్టుపక్క ప్రాంతాలలో మైనింగ్ బ్లాస్ట్ ల వలన ఆసియా ఖండంలోనే అతిపెద్ద రెండవ స్థానంలో ఉన్న బెలుం గుహలు ప్రమాదం అంచున ఉండటానికి గుర్తించి మైనింగ్ జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించడం జరిగింది. సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ 6000 సంవత్సరాల పూర్వం ఇక్కడి గుహలలో బౌద్ధులు వాడిన పాత్రలు వస్తువులు ఇక్కడ లభించాయని ప్రస్తుతం అవి అనంతపురం పురావస్తు ప్రదర్శనశాలలో ఉన్నాయని అలాగే దేశవ్యాప్తంగా ఎంతో మంది సందర్శకులు ఈ గుహలను చూడడానికి వస్తుంటారని మైనింగ్ బ్లాస్టింగ్ ల వలన ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని కావున గుహల సంరక్షణ దృష్ట్యా గుహల విషయమై ఆర్ అండ్ బి మంత్రి బిసి జనార్దన్ రెడ్డి కి మరియు టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ దృష్టికి తీసుకువెళ్లి గృహాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న బీసీ జనార్దన్ రెడ్డి గారు ఆధ్వర్యంలో వీటికి ఒక పరిష్కారం కచ్చితంగా లభిస్తుందని భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల మండల జనసేన పార్టీ నాయకులు పృథ్వీరాజ్ అవుకు మండల నాయకుడు అజిత్ రెడ్డి మరియు జనసైనికులు హొసన్నా, సందీప్, వినయ్, ఓనాత, పక్కీర తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేసిన భార్గవ్ రామ్.

### కార్యకర్తలకు అండగా టీడీపీ, భూమా కుటుంబం.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల అక్టోబర్ 06:** సిరివెళ్ల మండల కేంద్రంలోని కొల్లి జోజి అను బాధితునికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వచ్చిన 66,880 రూపాయల చెక్కును టిడిపి రాష్ట్ర యువనేత భూమ భార్గవ్ రామ్ సోమవారం పంపిణీచేశారు. కొల్లి జోజీ అనారోగ్య కారణాల ఎన్ ఐ టి సి ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్య సేవలు పొందారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న జోజి కుటుంబానికి వైద్య సేవల ఖర్చు బారంగా మారడం వల్ల ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమ అఖిల ప్రియ దృష్టికి తీసుకువెళ్లినట్లు ఎస్సీ కాలనీ బూత్ కమిటీ ఇంచార్జ్ లు జి రాజు, కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం అందించిన చెక్కును భూమా భార్గవ్ రామ్ అందజేసి మానవతా హృదయం చాటుకున్నారని రాజు, కుమార్ తెలిపారు. గతంలో భూమా అఖిల ప్రియా మంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీ కాలనీలో మరో నాలుగు కుటుంబాల వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు మరియు భూమా భార్గవ్ రామ్ మరియు భూమ జగత్ విఖ్యాత్ రెడ్డి ఆర్థిక సహాయం అందించి పేదల పట్ల ప్రజలు, భూమా కుటుంబానికి ఉన్న మానవత్వాన్ని చాటి చెప్పారని. అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయం నీది నుండి లబ్ధి పొందిన కుటుంబాలు ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పాడైపోయిన రోడ్లను వేసిన తర్వాతనే వాహనాలకుఫీజులు వసూలు చెయ్యండి.

**ఆంధ్ర ప్రగతి డౌన్ అక్టోబర్ 06:** డోన్ మండలంలోని జగదుర్తి గ్రామం దగ్గర ఆమక తాడు టోల్ ప్లాజా మేనేజర్ కి భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి సుంకయ్య సిపిఐ మండల కార్యదర్శి నారాయణ

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ...జాతీయ 44వ రహదారి దాదాపుగా కర్నూల్ నుండి అనంతపురం వరకు హైవే రోడ్లన్నీ గుంతల గుంతలుగా పాడైపోయినాయి జాతీయ 44వ రహదారి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నిత్యం వేల వాహనాలు తిరుగుతుంటాయి. ప్రయాణికులు చాలా ఇబ్బంది పడతా ఉన్నారు. మొన్న టోల్గేట్ ప్లాజా దగ్గర పాడైపోయిన రోడ్లన్నీ వేస్తే టోల్గేట్ ఫీజులు కడతాం లేదంటే కట్టమని ఎదురు తిరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి నేషనల్ హైవే రోడ్డు టోల్గేట్ పెట్టి వాహనా దారుల నుండి వేల రూపాయలు రోజు వసూలు చేస్తా ఉన్నారు ఫాస్ట్ ట్రాక్ పెట్టి ఖజానా ను కాళీ చేస్తున్నారు. ఫాస్ట్ గా రోడ్లు ఎందుకు వేయలేదని భారత కమ్యూనిస్టు పార్టీ ఆగ్ర వ్యక్తం చేస్తా ఉంది. అవసర నిమిత్తం బెంగళూరుకు హైదరాబాదుకు పోవాలంటే గుంతల్లో ఏ రకంగా పోతున్నారో అర్థం కాని పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బంది పడతా ఉన్నారు వాహనదారులు కూడా ఇబ్బంది పడతా ఉన్నారు ఇవన్నీ




చూస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు ఒక్క మారుమూల గ్రామానికి రోడ్లు అయినా బాగుంటాదేమో పేరుకు మాత్రమేజాతీయ రహదారి గుంతల రహదారి ఎంచుకోలేని గుంతలు ఉన్నాయి అధికారులకు కనపడడం లేదా పాడైపోయిన రోడ్లన్నీ సక్రమంగా ఏస్తే తప్ప లేదంటే టోల్ ప్లాజా దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారన్నారు అమకతాడు టోల్ ప్లాజా మేనేజర్ పీడీతో ఫోన్లో మాట్లాడి నాలుగు రోజుల లోపల రోడ్లన్నీ బాగు చేస్తామని హామీ ఇచ్చారు. తొందరగా పరిష్కరించకపోతే ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కోయిలకొండ నాగరాజు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి రామ్మోహన్ చేతివృత్తి దారుల సమైక్య జిల్లా కార్యదర్శి రామ్మోహన్ ప్యాపిలి మండల కార్యదర్శి మహేష్ నాయకులు బండపల్లి నాగరాజు మనోహర్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునః ప్రతిష్ట మహొత్సవానికి విరాళం బుగ్గ రాముడు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 06:** నంద్యాల పట్టణంలోని స్థానిక గోపాల్ నగర్ నందు ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక అభయ ఆంజనేయ స్వామి దేవాలయం పునః ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమానికి 10వేల 116/- రూపాయలు విరాళం అందజేసిన 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టీడీపీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ గోపాల్ నగర్ నంద్యాల యందు వెలసిన శ్రీ వరసిద్ధి వినాయక సహిత అభయాంజనేయ స్వామి వారి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా వైభవంగా పునః నిర్మాణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన లేకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఆలయ కమిటీ వారిని సూచించారు ఈ కార్యక్రమంలో 15వ వార్డు ఇంచార్జ్ గోసుల. నాగేశ్వరరావు,హౌసింగ్ నాగరాజు, శ్రీనివాసరావు, కరీం మరియు తదితర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ సంక్షేమమే సమర్ధపాలనకు నిదర్శనం.

## జనసేన పార్టీ నాయకులు దండు మురళీ కృష్ణ.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 06:**



ప్రణాళికబద్దంగా విద్యుత్ కొనుగోళ్ల చేసి కూటమి ప్రభుత్వం డబ్బు ఆద చేసింది.దేశ చరిత్రలోనే తొలిసారిగా ట్రూ డౌన్ చేసే ప్రక్రియను ప్రారంభించి ప్రజల కరెంట్ బిల్లుల ధరను తగ్గిస్తుంది.ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ విధానం.విద్యుత్ కొనుగోళ్లలో అధిక ధరలకు చెక్.ఈ చర్యలతో ప్రజలకు రూ.923.55 కోట్లు విద్యుత్ బిల్లుల భారం తగ్గిస్తున్న కూటమి ప్రభుత్వం.

ఇది చరిత్ర పాలనాసమర్థతకు నిదర్శనం.సంస్కరణలు, వ్యవస్థల సమర్ధ నిర్వాహణ వలనే ఇది సాధ్యమయ్యింది.విద్యుత్ చార్జీల తగ్గింపుతో ప్రజలకు ఆర్థిక ఉపశమనం.ప్రతి ఒక్క కార్యకర్త మన కూటమి ప్రభుత్వం చేసే కార్యక్రమాల ద్వారా జరిగే లబ్ధి గురించి ప్రజలకు వివరించాలసిన బాధ్యత మన పై ఉందని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ కార్యక్రమలే మన హస్తలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమలో నంద్యాల జనసేన పార్టీ నాయకులు మరాచు గురు బాబు, నాగి వెంకటేశ్వర్లు, శనగల కిషోర్ నాయుడు, దినేష్, అశోక్, శ్రవణ్, అడ్వకేట్ లు జీ.వీ.ఎన్.ప్రసాద్, జీ.శ్రీ చైతన్య, కృష్ణ గౌడ్, డాక్టర్ జీ.రమేష్ జనసైనికుల తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీతో అందరికీ మేలు.




**ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 06:**సూపర్ జీఎస్టీతో అన్నివర్గాల వారికి మేలు జరుగుతుందని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. సోమవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు. నాలుగు స్లాబులుగా ఉండే జిఎస్టిని కేంద్రం రెండు స్లాబులుగా సంస్కరించిందని, నిత్యవసర వస్తువులు, మందులపై జీరో శాతం జిఎస్టి అమల్లోకి తెచ్చిందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ గిఫ్ట్ గా అభివర్ణించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ట్రాక్టర్లు, విడిభాగాలకు, పంట రక్షణ, పోషణకు సంబంధించిన ఉపకరణాలకు, అత్యాధునిక వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ భారీగా తగ్గింపు చేసిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో డబుల్ ఇంజన్ సర్కార్ డబుల్ బెనిఫిట్స్ కల్పించిందన్నారు.చిరు వ్యాపారులకు, వ్యవసాయ, విద్యా రంగాలకు మేలు జరిగేలా జిఎస్టి తగ్గించారని ,మనం తయారు చేసిన వస్తువులు మనమే కొనుక్కునే విధంగా ఉండాలని, దీని ద్వారా ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కంచర్ల శివయ్య,మండల మాజీ అధ్యక్షులు ఉల్లి మధు, గోపవరం సొసైటీ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, మండల యూనిట్ ఇంచార్జి రాముడు గౌడ్, ఓ ప్రతాప్ రెడ్డి,తెలుగంగ 9 బ్లాక్ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, పొదుపు మహిళలు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 60 ఫిర్యాదులు.

## విచారణ జరిపి చట్ట పరిదిలో సత్వర న్యాయం అందిస్తాం.



**ఆంధ్రప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ అక్టోబర్ 06:**

నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ ఆదేశాలమేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు ఫిర్యాదిదారుల నుంచి 60 ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూసుకోవాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు.

1).నాకు ఉద్యోగం ఇప్పిస్తానని నా వద్ద నుండి 3,80,000/-సంతోష్ మరియు మధు అనే వ్యక్తులు డబ్బులు తీసుకొని ఉద్యోగం తెప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్నారు.నాకు న్యాయం చేయండని బొల్లవరం స్వాములు అడిషనల్ ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).2021 సంవత్సరంలో పాతమదుగుల గ్రామ పొలిమేర నందు రెండు ఎకరాల భూమిని 8 లక్షల రూపాయలకు లక్ష్మీ నరసయ్య,మద్దిలేటి, కస్తూరయ్య, మధుబాబు వ్యక్తులు నాకు అమ్మడం జరిగింది. సదరు భూమిని వేరే వ్యక్తులకు విక్రయించి నన్ను మోసం చేసినారని పాతమడుగుల గ్రామానికి చెందిన జి. పుల్లయ్య అడిషనల్ ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3).నా కారును వైయస్సార్ నగర్ లో నివాసం ఉంటున్న బ్రహ్మానంద రెడ్డి అను వ్యక్తి తీసుకొని వెళ్లి బాడుగ ఇవ్వకుండా కారు తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని నాకు న్యాయం చేయండని శ్రీనివాసరెడ్డి అడిషనల్ ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

# జిల్లా కలెక్టర్ చేతుల మీద రఫికి ఉత్తమ సేవకుడిగా ప్రశంసా పత్రం




**ఆంధ్ర ప్రగతి డోన్ అక్టోబర్ 06:** రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తూ ఈనెల అక్టోబర్ 6న జిల్లా స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను నంద్యాల కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక హాల్ నందు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గౌరవ సీఎం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర అవార్డులను ప్రధానం చేశారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రోగ్రాం ఏర్పాటు చేసినప్పటి నుంచి ప్రతి ప్రోగ్రాం లో పాల్గొంటూ ప్రజలకు , విద్యార్థులకు స్వచ్ఛత పై అవగాహణ కల్పించారు. అలాగే స్కూళ్లలోనూ కాలేజీలోనూ స్వచ్ఛత యొక్క అవశ్యకత గురించి తెలియజేస్తూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా పౌరుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహణ కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యం మేరకు శ్రమదానం కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని శుభ్రతతో పాటు సమాజ సేవలో పాల్గొనడం వల్ల ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధించవచ్చని తెలియజేస్తున్నారు. పిల్లల్ని కాలువలో మలవిసర్జన చేయకుండా చూసుకోవాలని, మురికి కాలువలో ప్లాస్టిక్ కవర్లు వెయ్యకూడదని అలాగే దోమ కాటు పై అవగాహణ కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా తీసుకెళ్లాడానికి తన వంతు కృషి చేస్తున్నారు.

అలాగే ఎలక్ట్రానిక్, ప్లాస్టిక్ వ్యర్థాలను మున్సిపాలిటీ వారికి అప్పగించాలని స్వచ్ఛత కోసం ప్రతి పౌరుడు కలిసి రావాలని అలా వచ్చినప్పడె ఆరోగ్యం వస్తుందని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పై ప్రత్యేక దృష్టి సాధించాలని మన జిల్లాను స్వచ్ఛ జిల్లా గా చెయ్యడం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పొడి చెత్త ,తడి చెత్త, ప్రమాదకరమైన చెత్తలపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహణ కల్పిస్తున్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయిస్తూ స్వచ్ఛతకు కృషి చేసినందుకు గాను సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా చేతుల మీద ఉత్తమ సేవకుడిగా ప్రశంసా పత్రం (స్వచ్ఛఅవార్డు) అందుకున్నారు.

ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ 2014 నుంచి స్కూల్స్, కళాశాలలలో విద్యార్థులకు, ప్రజలకు ఆరోగ్యం పై వాతవరణ కాలుష్యం పై వ్యక్తిగత శుభ్రత పరిసరాల పరిశుభ్రతల పై అవగాహణ కలిగిస్తున్నాను. శాస్త్రవేత్తలు గ్లోబల్ వార్మింగ్ పై హెచ్చరిస్తున్నారని తెలియజేస్తున్నాను. అలాగే బయటదొరికే ఫాస్ట్ ఫుడ్స్ ఆహారం, కల్తీ ఆహర పదార్థాల పై అవగాహణ కలిగి వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి. వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలని విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ - ఓజోన్ పొరను రక్షించుకోవాలని స్మార్ట్ ఫోన్ ఎక్కువ వాడకుడదని తెలిపారు. ఎక్కువగా వాడటం ద్వారా జ్ఞాపకశక్తి తగ్గడం, అసహనం, చిరాకు లాంటి పలు రకాల సమస్యలతో పాటు అది వారి మానసిక, శారీరక ఆరోగ్య పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందని మరణించిన తర్వాత నేత్రదానం, బ్రెయిన్ డెడ్ ,యాక్సిడెంటు అయినటువంటి కేసులలో అవయవాల దానం చెయ్యవచ్చు. ప్రస్తుత సమాజంలో అవయవదానం అవసరం చాలా ఎక్కువ అగుచున్న తరుణంలో ప్రజల్లో విశృత స్థాయిలో అవగాహణ అవసరమన్నారు.ఆడ మగ ఇద్దరూ సమానమేనని, లింగ వివక్ష చూపడం నేరమేనని తెలియజేశారు. ఆడబిడ్డలను పుట్టనిద్దాం, పెరగనిద్దాం, చదవనిద్దాం. అలాగే బాల్య వివాహాలు చేయకూడదని తెలియజేశారు. పిల్లలతో పని చేయించడం చట్టరిత్య నేరం. పిల్లలను బడిలో చేర్పించాలి. బాల కార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 చైల్డ్ లైన్ కేంద్రానికి సమాచారం అందించాలని విద్యార్థులకు, ప్రజలకు అవగాహణ కల్పిస్తున్నారు. మూఢకమ్మకాలపై ,

ఓటు హక్కు వినియోగం పై లింగ నిర్ధారణ నివారణ చట్టాలపై, పల్స్ పోలియో పై పాఠశాలల్లో,కాలేజీల్లో విద్యార్థులకు అవగాహణ కార్యక్రమాలు చేస్తూ మరియు పత్రికల ద్వారా ప్రజలను చైతన్యపరుస్తూ ప్రజలకు అవగాహణ కల్పిస్తూ సమాజంలో నా వంతు సామాజిక భాద్యతగా చేస్తున్న సేవలకు గుర్తించి సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కు జిల్లా స్వచ్ఛ అవార్డును నంద్యాలజిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియాగారి చేతుల మీదుగా ప్రశంశా పత్రం అందుకున్నాను.

ఈ అవార్డు పొందటం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే ప్రశంసా పత్రం పొందడం మరింత బాధ్యతను పెంచిందని ప్రజలకు సేవచేయడం తమ వంతు బాధ్యతగానిర్వహిస్తామని తెలిపారు.స్వాతంత్ర్య సమరయోధులు, శాస్త్రవేత్తలు, సంఘసంస్కర్తలు చేసిన సేవలే ఈనాడు మనం ఇంత సంతోషంగా , స్వేచ్ఛగా జీవిస్తున్నాం. కావున వారిని స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత వహించి సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు.

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం.

## ఏపీ స్టేట్ మార్క్ ఫెడ్ డైరెక్టర్,సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 06:**



ఆటోవాలాలకు అండగా కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది అని ఏపీ స్టేట్ మార్క్ ఫెడ్ డైరెక్టర్,సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి, అన్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆదాయం తగ్గితే ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడతారనే ఉద్దేశంతో వారిని ఆదుకునేందుకు తీసుకువచ్చినదే "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం అన్నారు,ఆటో క్యాబ్ డ్రైవర్లకు ఇది దసరా పండగ సమయం అని, కొద్ది రోజుల్లో దీపావళి పండుగ కూడా రాబోతోందని, ఈ పండుగల సమయంలో ఆటో డ్రైవర్ల, క్యాబ్ డ్రైవర్ల కుటుంబాల్లో సంతోషం నింపేందుకు 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించే కార్యక్రమానికి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఈరోజు "ఆటో డ్రైవర్ సేవలో" పథకం ప్రారంభించటం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు,గతంలో వైసిపి ప్రభుత్వం "వాహన మిత్ర" పథకం పేరుతో పదివేల రూపాయలు ఆటో డ్రైవర్లకు ఇచ్చేదనీ, అదే సమయంలో జరిమానాల పేరుతో అంతకు రెట్టింపు ఆటో డ్రైవర్ల నుంచి వసూలు చేసేదన్నారు. కానీ ఇప్పుడు అలాంటి వేధింపులు ఏమి లేవని చెప్పారు. ఏ రోజు ఆటో నడపకపోయినా ఆ రోజు ఇంట్లో పూట గడవని పరిస్థితుల్లో నిరంతరం కష్టపడుతూ బతికే వృత్తి ఆటో డ్రైవింగ్ అని, ఆటో డ్రైవర్లలో 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలవారే ఉంటున్నారని వీరికి ఇప్పుడు కూటమి ప్రభుత్వం అందించే 15 వేల ఆర్థిక సాయం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ఇటీవల కూటమి ప్రభుత్వం "శ్రీ శక్తి" పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమల్లోకి తీసుకురావడం జరిగింది. దీనివల్ల ఆటోలో వెళ్ళే ప్రయాణికుల సంఖ్య కొంత తగ్గితే ఆటో డ్రైవర్లకి నష్టం జరుగుతుందేమో అనే ఉద్దేశంతో, వీరిని కూడా ఆదుకోవాలని భావించిన మన ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్కొక్క ఆటో డ్రైవర్ కి 15 వేల రూపాయలు చొప్పున సాయం అందిందని తెలిపారు. మన నంద్యాల జిల్లాలో 10,006 మంది ఆటో డ్రైవర్లకు రూ.15 కోట్లు 90 వేల రూపాయల నగదు నేరుగా ఖాతాల్లో జమ చేయబడ్డాయని తెలిపారు, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 లక్షల మంది ఆటో డ్రైవర్లకు సాయం అందిందని ఈ సాయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మరియు డిప్యూటీ సీఎం పవన్ కు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు మరియు కూటమి ప్రభుత్వానికి ఆటో డ్రైవర్లు రుణపడి ఉంటారని తెలిపారు.

# ఆశ వర్కర్స్ కు కనీస వేతనాలు చెల్లించాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 06:** ఆశ వర్కర్స్ గత 20 సంవత్సరాలుగా పేద ప్రజలకు గర్భవతులకు బాలింతలకు చిన్నపిల్లలకు వివిధ రోగాలతో ఉండిన ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఆశా వర్కర్స్ కు కనీస వేతనాలు పెంచాలని సూపరిండెంట్ గురుస్వామి కి మెమొరండం ఇవ్వడం జరిగినది. సిఐటియు జిల్లా అధ్యక్షులు వి. ఏసు రత్నం ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి రమణకుమారి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం నాయకులు ఆశ వర్కర్స్ వేతనాలు పెంచుతామని వాగ్దానం చేశారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న నేటికీ ఆశ వర్కర్స్ కు వేతనాలు పెంచడం లేదు. రోజురోజుకు పెరుగుతున్న ధరలతో పోటీపడి పిల్లల వైద్య ఖర్చులు విద్య ఖర్చులు భరిస్తూ కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా ఉందన్నారు. ఆశ వర్కర్స్ కు అన్ని రకాల జాతీయ సెలవులు పండగ సెలవులు వారాంతపు సెలవులు క్యాజువల్ లీవ్స్ మెడికల్ లీవ్స్ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. దహన సంస్కారాలకు 20 వేల రూపాయలు చెల్లించాలన్నారు. ఫైవ్ జి మొబైల్స్ ఇవ్వాలి సిమ్ కార్డు ఇవ్వాలి. నాణ్యమైన యూనిఫారం ఇవ్వాలని ఇవ్వాలి. పీహెచ్సీలకు వెళ్లిన ప్రతి సందర్భంలో టి ఏ డి ఏ ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఎన్ఎం జీఎన్ఎం శిక్షణ పొందిన ఆశా కార్యకర్తలకు పర్మినెంట్ పోస్టులు సందర్భంగా ప్రాధాన్యత ఇవ్వాలి పెరుగుతున్న జనాభా కనుగుణంగా ఆశా కార్యకర్తలు నియామకం పెంచాలని ప్రభుత్వమే నియామకాలు చేపట్టాలని వారు కోరారు రికార్డ్స్ మరియు అదన పనులు చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన గూడెంలలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా మార్పు చేసి ఆశలతో పాటు సమానంగా వేతనాలు ఇవ్వాలి. ప్రమాదంలో గాని అనారోగ్యంతో గాని మరణించిన ఆశ కార్యకర్త కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి ఆశ వర్కర్స్ పై రాజకీయ జోక్యం లేకుండా చూడాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆశ కార్యకర్తలకు వర్తింపచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి షమీం శివమ్మ శిరోమణి వసంత సోని తదితరులు పాల్గొన్నారు.

# కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరికి అకడమిక్ అచివర్స్ అవార్డు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 06:** విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అప్సా తరపున రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ ప్రధానోపాధ్యాయులకు అవార్డులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణానికి చెందిన కరుణామయ విద్యాసంస్థల చైర్మన్, రాయలసీమ రీజియన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దండే దస్తగిరి కి అప్స ఐకాన్ అకాడమిక్ అచివర్స్ అవార్డు రాష్ట్ర నాయకుల చేత అందించడం జరిగింది. గత 30 సంవత్సరాల నుంచి నంద్యాల పట్టణంలో ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ తరపున ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రైవేటు టీచర్లకు, ప్రవేట్ కరెస్పాండెంట్లకు ఎలాంటి సహాయం వచ్చిన ముందుండే వ్యక్తిగా దస్తగిరికి పేరు ఉంది. ఈయన చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర నాయకత్వం అచీవర్స్ అవార్డుతో సత్కరించడం ఆనందదయకమని పలువురు ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# అంధులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి..!-బిసి రాజారెడ్డి.

= మా తండ్రి కీ. శే.బిసి గుర్రెడ్డి గారి జ్ఞాపకార్థం 2009 అక్టోబర్ లో ప్రారంభమైన పింఛన్ పంపిణీ కార్యక్రమం

= 17 సంవత్సరంలోకి అడుగుపెట్టిన అంధులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం

= 16 ఏళ్లుగా సొంత డబ్బులతో అందులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న బీసీ రాజారెడ్డి

= గత నెల వరకు 160 మంది అంధులకు ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున పింఛన్ అందజేత

= నేటి నుంచి అదనంగా రూ.200 పెంచి 200 మందికి ఒక్కొక్కరికి రూ.700 చొప్పున పింఛన్ పంపిణీ












**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె అక్టోబర్ 06:**
అంధులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక బిసి గుర్రెడ్డి కాలనీలో అంధులతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఒక్కొక్కరికి రూ.700 చొప్పున 200 మందికి బిసి రాజారెడ్డి సొంత డబ్బులతో పింఛన్ పంపిణీ చేశారు. ముందుగా కీ.శే. బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతులు, కీ.శే. బిసి బాలతిమ్మారెడ్డిల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ.. మా తండ్రి కీ. శే.బిసి గుర్రెడ్డి జ్ఞాపకార్థం 2009 అక్టోబర్ లో అంధులకు పింఛన్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించామన్నారు. 16 ఏళ్లుగా ప్రతినెల ఒకటో తేదీనే సొంత డబ్బులతో వారికి పింఛన్ అందిస్తున్నామన్నారు. నేటితో పింఛన్ల పంపిణీ కార్యక్రమం 17 సంవత్సరంలోకి అడుగుపెట్టిందన్నారు. గత నెల వరకు 160 మంది అంధులకు ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున పింఛన్ అందించామని, నేటి నుంచి అదనంగా రూ.200 పెంచి 200 మందికి ఒక్కొక్కరికి రూ.700 చొప్పున పింఛన్ పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అంధులంటే చిన్నచూపు చూడటం తగదన్నారు. అంధులు, దివ్యాంగుల పట్ల గౌరవంగా మెలగాలని సూచించారు. వారికి మంచి చేయకపోయినా పర్వాలేదు కానీ చెడు మాత్రం చేయకూడదన్నారు. నేటి సమాజంలో రోజురోజుకు మానవత విలువలు కనుమరుగవుతుండడం బాధ కలిగిస్తోందన్నారు. నేటి ఆధునిక యుగంలో అందరూ డబ్బు కోసం పరిగెడుతూ మానవ సంబంధాలకు దూరం అవుతున్నారన్నారు. అంధులకు ఎంతో మనోధైర్యం ఉంటుందని వారు ఆత్మవిశ్వాసంతో బ్రెయిని లిపిలో ఉన్నత విద్యను అభ్యసిస్తే మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. కడప జిల్లాకు చెందిన బూడిద శ్రీనివాసులు రెడ్డి, మహారాష్ట్ర ఉల్లాస నగరానికి చెందిన ప్రాంజల్ అనే మహిళ, తూర్పుగోదావరి జిల్లా గుండవల్లి గ్రామానికి చెందిన కట్టా సింహాచలం లు అంధులైనప్పటికీ పట్టుదలతో ఉన్నత విద్యలు చదివి ఐఏఎస్ లు అయ్యారన్నారు. హైదరాబాద్ కు చెందిన గొల్ల శ్రీకాంత్ అంధుడని హైదరాబాదు ఐఐటి లో సీటు నిరాకరిస్తే అమెరికాలో సీటు సంపాదించి నేడు 300 కోట్ల వ్యాపార సామ్రాజ్యానికి అధిపతి అయ్యాడన్నారు. అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. మా తల్లిదండ్రులు కీ. శే. బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతులు మా అన్నదమ్ములను క్రమశిక్షణతో పెంచి మా భవిష్యత్తుకు మంచి బాటలు వేశారన్నారు. వారి రుణం తీర్చుకునేందుకు సేవా కార్యక్రమాలు చేయడం వల్ల నాకు ఎంతో ఆత్మ సంతృప్తి లభిస్తోందన్నారు. సేవా కార్యక్రమాల విషయంలో అన్నదమ్ములు, ఆత్మీయుల ప్రోత్సాహం ఎన్నటికీ మరువలేనిదన్నారు. బనగానపల్లె వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ... కుల మతాలకు , ప్రాంతాలకు అతీతంగా బిసి రాజారెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకుంటున్నారని కొనియాడారు. బనగానపల్లె పట్టణ సర్పంచ్ గా పనిచేసిన సమయంలో పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన ఘనత బిసి రాజారెడ్డికి దక్కుతుందన్నారు. బిసి కుటుంబంతో తమ కుటుంబానికి ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ప్రముఖ గజల్ గాయకుడు మహమ్మద్ మియా తన పాటలతో అందరినీ అలరించారు. అనంతరం అందులకు వారితో పాటు వచ్చిన సహాయకులకు భోజనం వసతి కల్పించి బిసి రాజారెడ్డి స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో బొబ్బల మహేశ్వర్ రెడ్డి , రోటరీ క్లబ్ నెంబర్ బలరామయ్య పాల్గొన్నారు.





# కురుపాం ఘటన ప్రభుత్వం నిర్లక్ష్యమే

**కూటమి ప్రభుత్వమే ఇందుకు బాధ్యత వహించాలి**

**ఒక్కో కుటుంబాలకు 50 లక్షల పరిహారం చెల్లించాలి**

**పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్**



విజయవాడ,**అక్టోబర్ 6ఆంధ్ర ప్రగతి** కురుపాం గిరిజన గురుకులంలో కలుషిత నీరు తాగి ఇద్దరు విద్యార్థినులు మరణించిన ఘటనపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. పాలనా వైఫల్యంతో ముక్కు పచ్చలారని బిడ్డలను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. 128 మంది గిరిజన బిడ్డలు ఆస్పత్రుల పాలయ్యారంటే ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. చనిపోయిన బిడ్డల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. గిరిజన బిడ్డల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ?గిరిజన బిడ్డలు ఏం తింటున్నారో చూసే పర్యవేక్షణ ఈ ప్రభుత్వానికి అసలే లేదని విమర్శించారు. సంక్షేమ బడుల్లో తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు కూడా లభించడం లేదని చెప్పు కొచ్చారు. గిరిజన బిడ్డల కడుపునకు బుక్కెడు అన్నం పెట్టడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి గిరిజన బిడ్డల సంక్షేమం పట్టదా అని ప్రశ్నించారు వైఎస్ షర్మిల.అత్యవసర వార్డుల్లో చికిత్స పొందుతున్న బిడ్డలకు మెరుగైన వైద్యం అందేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ ఘటన మరోచోట పునరావృతం కాకుండా ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరుపాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని రోగాలపై నెట్టి తప్పుకుందామని చూస్తే ఊరుకునేది లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డలపై కూటమి ప్రభుత్వానికి అంత చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. అవి వసతి గృహాలు కాదని.. సమస్యలకు లోగిళ్లని విమర్శించారు. ?గురుకులాల పేరు చెబితేనే బిడ్డలు వణుకుతున్నారంటే అక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోందని షర్మిల విమర్శించారు.

# వరుసగా రెండోరోజూ ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్-విజయవాడ రహదారిపై ఇక్కట్లు**

**ఎల్‌బి నగర్ మెట్రో వద్ద కిలోమీటర్ వరకు ప్రయాణికుల క్యూ**



హైదరాబాద్,**అక్టోబర్ 6ఆంధ్ర ప్రగతి**
దసరా సెలవులకు వెళ్లిన వారు తిరిగి రావడంతో వరుసగా రెండోరోజూ విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. నల్గొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పెద్దకాపర్తి, చిట్యాల వద్ద వంతెన నిర్మాణ పనుల వల్ల ఈ సమస్య ఏర్పడింది. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు నగర బాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ ప్లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేసారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ చింతలకుంట నుంచి కొత్తపేట వరకు భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. చింతలకుంట పైవంతెనపై ట్రావెల్స్ బస్సులు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌జామ్ కారణంగా కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు.దసరా పండుగ సెలవులు ముగియడంతో ప్రజలు హైదరాబాద్ తిరిగి చేరుకుంటున్నారు. దీంతో ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఎంతకూ వాహనాలు కదలక పోవడంతో జనం మెట్రో రైలును ఆశ్రయించారు. దీంతో ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. ఈ నేపథ్యంలో మెట్రో సిబ్బంది ప్రయాణికులను క్యూ పద్ధతిలో పంపిస్తున్నారు. జిల్లాల నుంచి వచ్చిన వారితోపాటు ఆఫీసులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లేవారు పెద్ద సంఖ్యలో ఉండటంతో కీలోమీటర్ మేర క్యూలైన్‌లో నిల్చున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. క్యూలైన్ నుంచి ప్లాట్‌ఫారం వద్దకు చేరేందుకు సుమారు రెండు గంటల సమయం పడుతున్నది. మరోవైపు చౌటుప్పల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నల్లగొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు వాహనాలు నిలిచిపోయాయి. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు నగరబాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ ఎ÷-లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేస్తున్నారు.

# తిరుపతి ఎస్వీ వర్సిటీకి బాంబు బెదిరింపు

**చంద్రబాబు పర్యటన నేపథ్యంలో పోలీసుల అప్రమత్తం -డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర గాలింపు...తనిఖీలు**



తిరుపతి,**అక్టోబర్ 6ఆంధ్ర ప్రగతి**
తిరుపతి నగరంలో మరోసారి బాంబు బెదిరింపు వ్యవహారం కలకలం రేపింది. సిఎం చంద్రబాబు మంగళవారం తిరుపతి పర్యటన నేపథ్యంలో బెదిరింపులు రావడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. తిరుపతి ఎస్వీ వ్యవసాయ వర్సిటీకి బాంబు బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. వర్సిటీ దగ్గర సీఎం చంద్రబాబు పర్యటన కోసం హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. హెలిప్యాడ్ దగ్గర ఐఈడీ బాంబులు పెట్టినట్టు ఈ-మెయిల్ వచ్చింది. దీంతో వెంటనే అప్రమత్తమైన అధికారులు హెలిప్యాడ్ పరిసరాల్లో బాంబు స్క్వాడ్, పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. మరోవైపు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే గతంలోనూ తిరుపతి నగరానికి బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చిన విషయం తెలిసిందే. నాలుగు చోట్ల ఆర్డీఎక్స్ పేలుడు పదార్థాలు పేలనున్నాయి.. అంటూ టీటీడీ డోనార్ సెల్‌కు మెయిల్స్ వచ్చాయి. మెయిల్‌తో బాంబు డిస్పోజల్, డాగ్ స్క్వాడ్లతో తిరుపతితోపాటు తిరుమలనూ అధికారులు జల్లెడ పట్టారు. తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు దొరకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, అప్పుడు కూడా.. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఈ బాంబు బెదిరింపులు రావడం గమనార్హం. అసలు బెదిరింపులకు ఎవరు పాల్పడుతున్నారు ..ఎందుకు పాల్పడుతున్నారు..? ఈ బెదిరింపుల వెనక రాజకీయ లేదా వ్యక్తిగత కుట్రలు ఉన్నాయా..? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తాజా బెదిరింపుల నేపథ్యంలో తిరుపతిలో భద్రతను మరింతపెంచారు.

# తారా జువ్వలా బంగారం ధరలు

**24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,420**

**కిలో వెండి సుమారు రూ.1.54 లక్షలకు చేరిక**

న్యూఢిల్లీ,**అక్టోబర్ 6ఆంధ్ర ప్రగతి**
బంగారం ధర రోజురోజుకూ దూసుకెళ్తోంది. రోజుకో కొత్త రికార్డు సృష్టిస్తూ అందనంత ఎత్తుకు చేరుకుంటోంది. ట్రంప్ టారిఫ్‌లు, అంతర్జాతీయ భౌగోళిక పరిస్థితులు, కేంద్రీయ బ్యాంకుల కొనుగోళ్లు కలిసి పుత్తడికి ఇన్నాళ్లు డిమాండ్ పెంచగా.. తాజాగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ ఇంకా కొనసాగుతుండడంతో బంగారం ధరకు పట్టపగ్గాల్లేకుండా పోయింది. దీంతో అంతర్జాతీయ విపణిలో ఔన్సు ధర 4 వేల డాలర్ల దిశగా పయనిస్తోంది. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగా పసిడి ధర సరికొత్త రికార్డులను తిరగరాస్తోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర సోమవారానికి 3935 డాలర్లకు చేరింది. డాలర్ విలువ రూ.88.79 కావడంతో దీని ధర ఎక్కువగా ఉంది. ఈ ధరలను అనుసరించి హైదరాబాద్‌లో 24 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,23,420కి చేరుకుంది. 22 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,10,700 పలుకుతోంది. ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందదన్న అంచనాలు, డాలర్ ఇండెక్స్ క్షీణించడం, అమెరికా బాండ్ల రాబడి పడిపోవడం వంటివి ఇప్పటికే బంగారానికి డిమాండ్ పెంచాయి. మరోవైపు భౌగోళిక అనిశ్చిత పరిస్థితుల కారణంగా డాలర్‌కు బదులు కేంద్ర బ్యాంకులు పసిడి నిల్వలను పెంచుకుంటూ ఉండడం మరో కారణమని అనలిస్టులు చెబుతున్నారు. అటు కిలో వెండి ధర కూడా రూ.లక్షన్నర దాటింది. హైదరాబాద్ మార్కెట్‌లో ప్రస్తుతం కిలో వెండి సుమారు రూ.1.54 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. బంగారం ధర ఈ స్థాయిలో పెరుగుతుండడంతో సామాన్యులు బంగారం కొనేందుకు వెనకాడుతున్నారు. దీంతో క్రయవిక్రయాలు చాలా వరకు తగ్గాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ప్రత్యామ్నాయంగా ఇతర ఆభరణాల వైపు మగువలు మొగ్గుచూపు తున్నారని చెబుతున్నారు. పసిడి ధర తాజా దూకుడుకు అమెరికా షట్‌డౌన్ ఆజ్యం పోసింది. అమెరికన్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి డేటా ఏదీ అందుబాటులో లేకుండా పోయింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తన మానిటరీ పాలసీ నిర్ణయాలకు కూడా ఈ డేటానే కీలకం. ఇంకా ఎన్నాళ్లీ అనిశ్చితి కొనసాగుతుందనే దానిపై స్పష్టత లేకపోవడంతో పుత్తడికి తాజాగా మరింత డిమాండ్ పెరుగుతోంది.

# నటుడు విజయ్ దేవరకొండ కారుకు ప్రమాదం

**జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఘటన**



జోగులాంబ **అక్టోబర్ 6ఆంధ్ర ప్రగతి** హీరో విజయ్ దేవరకొండ కారుకు ప్రమాదం జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి దగ్గర ముందు వెళ్తోన్న బొలెరో వాహనం సడెన్ బ్రేక్ వేయడంతో విజయ్ కారు ఢీ కొట్టింది. దీంతో విజయ్ దేవరకొండ కారు పాక్షికంగా దెబ్బతింది. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విజయ్ పుట్టపర్తి వెళ్లి తిరిగి హైదరాబాద్ తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విజయ్ ఆదివారం పుట్టపర్తిని దర్శించుకున్నారు. తిరిగి హైదరాబాద్ వచ్చేటపుడు జోగులాంబ గద్వాల జిల్లా ఉండవల్లి శివారులోని వరసిద్ది వినాయక పత్తి మిల్లు దగ్గరకు రాగానే విజయ్ కారు ప్రమాదానికి గురైంది. విజయ్ దేవర కొండ డ్రైవర్ అందే శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఘటన తర్వాత మరో కారులో విజయ్ దేవరకొండ హైదరాబాద్ కు వెళ్లారు. విజయ్ ,రష్మిక నిశ్చితార్థం వార్తలు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో పుట్టపర్తిలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహా సమాధిని దర్శన సమయంలో విజయ్ చేతికి ఉన్న రింగ్ వైరల్ అవుతోంది. విజయ్,రష్మిక ఎంగేజ్ మెంట్ రింగ్ అని అందరు చర్చించుకుంటున్నారు. విజయ్ తన నిశ్చితార్థం తర్వాత తొలిసారిగా బహిరంగ ప్రదేశంలో కనిపించడం, అదీ తన కుటుంబ సమేతంగా ఆధ్యాత్మిక యాత్రకు వెళ్లడం... ఈ రెండు సంఘటనలూ అభిమానుల్లో పెద్ద చర్చకు దారితీశాయి. ఆయన కుడిచేతి ఉంగరం వేలికి మెరుస్తున్న రింగ్ ఫోటోలు ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఈ రింగ్ బంధమే విజయ్-రష్మిక నిశ్చితార్థానికి బలమైన ఆధారాన్ని ఇస్తోందని నెటిజన్లు గట్టిగా నమ్ముతున్నారు

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక
మంగళవారం 7 అక్టోబర్ 2025

# సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ పై టీమిండియా కన్ను

- టీమిండియా కాంబినేషన్‌లో స్వల్ప మార్పులు!
- బుమ్రాకు రెస్ట్ ఇచ్చి ప్రసిధ్ కృష్ణకు అవకాశం!





వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో శుభారంభం చేసిన భారత్.. ఆఖరి పోరుకు సిద్ధమైంది. శుక్రవారం నుంచి ఢిల్లీ వేదికగా రెండో టెస్ట్ ప్రారంభం కానుంది. ఏకపక్షంగా సాగిన తొలి టెస్ట్‌లో పూర్తి ఆధిపత్యం చెలాయించిన భారత్.. ఇన్నింగ్స్ 140 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్‌కు వెస్టిండీస్ ఏ మాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి వెస్టిండీస్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూ కట్టారు. మరోవైపు వెస్టిండీస్ బౌలర్లను భారత బ్యాటర్లు చితక్కొట్టారు. ఆఖరి టెస్ట్‌లోనూ ఇదే జోరును కొనసాగించి సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది.అయితే ఈ మ్యాచ్‌కు టీమిండియా కాంబినేషన్‌లో స్వల్ప మార్పులు జరిగే అవకాశం ఉంది. స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇచ్చి ప్రసిధ్ కృష్ణకు అవకాశం ఇచ్చే ఛాన్స్ ఉంది. ఆస్ట్రేలియా పర్యటనలోని వన్డే సిరీస్‌కు ఎంపికైన ప్రసిధ్ కృష్ణకు గేమ్ టైమ్ ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకోనున్నారు. ఒకవేళ సిరాజ్‌కు రెస్ట్ ఇవ్వాలనుకుంటే బుమ్రా జట్టులో కొనసాగుతాడు. వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు తీసిన బుమ్రా.. రెండో ఇన్నింగ్స్‌లో వికెట్లు సాధించలేకపోయాడు.మరోవైపు ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ క్రికెట్ స్టేడియం స్పిన్‌కు అనుకూలంగా ఉండనుంది. ఈ క్రమంలోనే టీమిండియా ఎక్స్‌ట్రా స్పిన్ ఆల్‌రౌండర్‌తో బరిలోకి దిగనుంది. పేస్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి స్థానంలో అక్షర్ పటేల్ బరిలోకి దిగే అవకాశం ఉంది. తొలి టెస్ట్‌లో నితీష్ కుమార్ రెడ్డి కొన్ని ఓవర్లు బౌలింగ్ చేసినా వికెట్ దక్కలేదు. అయితే అతనికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. తొలి టెస్ట్‌లో విఫలమైన సాయి సుదర్శన్‌ను తప్పించి దేవదత్ పడిక్కల్‌కు అవకాశం కల్పించే ఛాన్స్ ఉంది. అయితే ఒకే ఇన్నింగ్స్ వైఫల్యానికి సాయి సుదర్శన్‌ను పక్కనపెడుతారా అంటే అవుననే కచ్చితంగా చెప్పలేం. మిగతా కాంబినేషన్‌లో ఎలాంటి మార్పులు జరిగే అవకాశం లేదు.వెస్టిండీస్‌తో రెండో టెస్ట్‌కు భారత తుది జట్టు(అంచనా):యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్, ధ్రువ్ జురెల్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, ప్రసిధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్

# విరాట్-రోహిత్‌కు బీసీసీఐ అల్టిమేటం!

**వరల్డ్ కప్ 2027లో చోటు కోసం షరతులు!**



భారత క్రికెట్‌లో పెద్ద మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మొదట కెప్టెన్సీ బాధ్యతను శుభ్‌మన్ గిల్‌కు అప్పగించారు, ఇప్పుడు %దీజజ×% జట్టులోని ఇద్దరు అత్యంత అనుభవజ్ఞులైన ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ విషయంలో కఠినంగా వ్యవహరించింది. ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు దేశవాళీ క్రికెట్ ఆడకపోతే, 2027 ప్రపంచ కప్ ఎంపికలో వారిని చేర్చుకోబోమని బోర్డు స్పష్టం చేసింది. ప్రధాన సెలెక్టర్ అజిత్ అగార్కర్ అక్టోబర్ 5న విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఎంపిక ప్రక్రియ ఇప్పుడు పూర్తిగా ప్రదర్శన ఆధారంగా ఉంటుందని అన్నారు. "అంతర్జాతీయ మ్యాచ్‌లు లేనప్పుడు దేశవాళీ క్రికెట్ ఆడాలని మేము ఆటగాళ్లకు స్పష్టంగా చెప్పాము. ఈ నియమం అందరికీ వర్తిస్తుంది" అని ఆయన అన్నారు.విజయ్ హజారే ట్రోఫీ వంటి టోర్నమెంట్లు ఇప్పుడు ఎంపికకు ముఖ్యమైన ఆధారాలుగా మారతాయని అగార్కర్ తెలిపారు. అంటే పేరు లేదా అనుభవం మాత్రమే కాదు, మైదానంలో ఇటీవలి ప్రదర్శన కూడా ఆటగాళ్ల స్థానాన్ని నిర్ణయిస్తుంది.గత కొన్ని సంవత్సరాలుగా విరాట్, రోహిత్ తరచుగా విశ్రాంతి లేదా విరామం తీసుకుంటూ కనిపించారు. ఈ సమయంలో వారు దేశవాళీ టోర్నమెంట్ల నుంచి దూరంగా ఉన్నారు, అయితే యువ ఆటగాళ్ళు అక్కడ తమ స్థానాన్ని సంపాదించడానికి కష్టపడ్డారు, కానీ ఇప్పుడు %దీజజ×% ఏ ఆటగాడైనా, ఎంత పెద్ద పేరున్న ఆటగాడైనా దేశవాళీ క్రికెట్‌కు దూరంగా ఉండకూడదని స్పష్టం చేసింది.ప్రపంచ కప్ 2027లో ఆడాలంటే ఇప్పుడు విరాట్, రోహిత్ మళ్లీ తమ ఆటతో తాము నిరూపించుకోవాలి. ఇద్దరు ఆటగాళ్లు ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో మాత్రమే చురుకుగా ఉన్నారు, ఎందుకంటే వారు ఇప్పటికే టెస్ట్, టీ20 క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నారు. కాబట్టి వారి పూర్తి దృష్టి పరిమిత ఓవర్లపై ఉంటుంది, అయితే సెలెక్టర్ల సందేశం స్పష్టంగా ఉంది, సీనియారిటీ కాదు, పనితీరు మాత్రమే జట్టులో చేరేందుకు పాస్‌పోర్ట్ అవుతుంది.కెప్టెన్సీని శుభ్‌మన్ గిల్‌కు అప్పగించి కఠినమైన ఎంపిక విధానాన్ని అవలంబించడం ద్వారా, భారత క్రికెట్ భవిష్యత్తు యువ, ఫిట్‌గా ఉండే ఆటగాళ్ల చేతుల్లో ఉంటుందని బోర్డు సందేశం ఇవ్వాలనుకుంటోంది. ఈ నిర్ణయం అభిమానులకు ఆశ్చర్యం కలిగించవచ్చు, కానీ ఇది భారత జట్టులో పోటీని, పారదర్శకతను పెంచుతుంది.మరోవైపు చాలా రోజుల తర్వాత వన్డే ఆడబోతున్న విరాట్, రోహిత్ కోసం అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అందుకే ఆస్ట్రేలియాలో జరిగే వన్డే సిరీస్ టికెట్ల కోసం ఎగబడుతున్నారు. భారత్ %జం% ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ ఎప్పుడూ ఆసక్తిని కలిగిస్తుంది. ఇప్పుడు వన్డే జట్టులోకి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తిరిగి రాకతో ఈ పోటీపై మరింత ఆసక్తి ఏర్పడింది. అక్టోబర్ 25, 2025న ఐకానిక్ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగే మూడో వన్డే కోసం టికెట్లు ఆన్‌లైన్‌లో పెట్టారు. గంటల వ్యవధిలోనే టికెట్లు అమ్ముడైపోయాయి. అక్టోబర్ 29, 2025న చారిత్రాత్మక మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరగనున్న తొలి ఇండియా %జం% ఆస్ట్రేలియా %ట20×% టిక్కెట్లకు కూడా భారీ డిమాండ్ ఉంది.

# భారత్ -పాకిస్థాన్ మ్యాచ్‌లో వింతైన సంఘటనలు



2025 మహిళల ప్రపంచ కప్‌లో ఆదివారం పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. సాధారణంగా ఇండో- పాక్ మ్యాచ్ అంటేనే కాంట్రవర్సీలు ఉంటాయి. తాజాగా మహిళల మ్యాచ్‌లోనూ ఇలాంటి సంఘటనలే జరిగాయి. ఈసారి భారత్- పాక్ మ్యాచ్‌లో ఒకటి,రెండు కాదు నాలుగు వింత సంఘటనలు జరిగాయి.2025 ఆసియా కప్‌లో పాక్ ఆటగాళ్లతో భారత పురుషుల జట్టు కరచాలనం చేయలేదు. అదే విధానాన్ని భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఫాలో అయ్యింది. టాస్ సమయంలో పాక్ కెప్టెన్ ఫాతిమా సనాతో కరచాలనం చేయలేదు. కనీసం ఒకరినొకరు చూసుకోలేదు.టాస్ సమయంలో ఇంకో అనూహ్యమైన సంఘటన జరిగింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కాయిన్‌ను గాల్లోకి విసిరినప్పుడు, పాక్ కెప్టెన్ ఫాతిమా టెయిల్స్ అని కాల్ ఇచ్చింది. అయితే, మ్యాచ్ రిఫరీ షాండ్రే ఫ్రిట్జ్ మాత్రం ఆమె హెడ్స్ అన్నట్లుగా చెప్పింది. టాస్ కూడా అనుకూలంగా రావడంతో ఫాతిమా అక్కడ జరిగిన పొరపాటును చెప్పే ప్రయత్నం చేయలేదు.ఈ మ్యాచ్‌లో మైదానం పురుగులతో నిండిపోయింది. దీని వల్ల ఆటకు అంతరాయం ఏర్పడింది. దాదాపు పావుగంట మ్యాచ్ ఆగిపోయింది. సిబ్బంది వచ్చి పిచికారి కొట్టి పురుగులను వెళ్లగొట్టారు. ఆ తర్వాత మ్యాచ్ ప్రారంభం అయ్యింది.మ్యాచ్‌లో పాక్ బ్యాటర్ మునిబా అలీ రనౌట్ వివాదాస్పదం అయ్యింది. పాక్ ఇన్నింగ్స్‌లో నాలుగో ఓవర్ చివరి బంతికి మునీబ్ అలీని థర్డ్ అంపైర్ రనౌట్‌గా ప్రకటించాడు. నిజానికి, క్రాంతి గౌర్ వేసిన బంతి మునీబా ప్యాడ్‌ను తాకి గల్లీలోకి ఎగిరింది. అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న దీప్తి శర్మ బంతిని తీసుకొని స్టంప్స్‌పైకి విసిరింది. మునీబా క్రీజు లోపల తన బ్యాట్‌ను పైకెత్తి చూస్తుండగా అది ఆమెకు తగిలింది. ఆ తర్వాత థర్డ్ అంపైర్ ఆమెను ఔట్‌గా ప్రకటించాడు. ఇది కాస్త కాంట్రవర్సీ అయ్యింది.పాక్‌పై టీమ్‌ఇండియా 88 పరుగుల తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టింది. 248 పరుగుల ఛేదనలో దిగిన పాకిస్థాన్ 43 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌట్ అయ్యింది. పాక్ బ్యాటర్లలో సిద్రా అమిన్ (81 పరుగులు) రాణించింది. ఆమెనే పాక్‌లో టాప్ స్కోరర్. సిద్రా పోరాటంతో పాక్ గేమ్‌లోకి వచ్చినట్లు కనిపించింది. కానీ ఆమెను స్నేహ్ రానా అద్భుత బంతిలో బోల్తా కొట్టించింది. భారత్ బౌలర్లలో క్రాంతి గౌడ్, దీప్తి శర్మ తలో 3, స్నేహ్ రానా 2 వికెట్లు దక్కించుకున్నారు.ఈ విజయంతో భారత్ పాయింట్స్ టేబుల్‌లో టాప్‌లోకి దూసుకెళ్లింది. ఇప్పటికి రెండు మ్యాచ్‌లు ఆడిన టీమ్‌ఇండియా రెండింట్లోనూ నెగ్గింది. దీంతో ప్రస్తుతం 4 పాయింట్లు (ం1.515 రన్‌రేట్)తో టాప్‌లో ఉంది. ఇక భారత్ తమ తదుపరి మ్యాచ్ అక్టోబర్ 09న సౌతాఫ్రికాతో ఆడాల్సి ఉంది.

# టీ20లో విధ్వంసం సృష్టించిన ఉర్విల్ పటేల్



కేవలం 28 బంతుల్లోనే సెంచరీ సాధించి టీ20 క్రికెట్‌లో ఒక ఉత్కంఠభరితమైన భారత బ్యాట్స్‌మన్ సంచలనం సృష్టించాడు. భూకంపం వచ్చినట్లుగా ఈ భారత బ్యాట్స్‌మన్ క్రికెట్ మైదానంలో విధ్వంసం సృష్టించాడు. ఈ ప్రమాదకరమైన బ్యాట్స్‌మన్ బ్యాటింగ్ తో ప్రత్యర్థి జట్టు బౌలర్లు చేతులు ఎత్తేశారు. ఈ భారత బ్యాట్స్‌మన్ తన చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లో సిక్సర్ల వర్షం కురిపించి సత్తా చాటాడు.భారత 26 ఏళ్ల తుఫాన్ బ్యాట్స్‌మన్ ఉర్విల్ పటేల్ టీ20 క్రికెట్‌లో ఈ మైలురాయిని సాధించాడు. సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీ (%వాహీూ%) 2024-25 సీజన్‌లో గుజరాత్ తరపున ఆడిన ఉర్విల్ పటేల్, నవంబర్ 27, 2024న త్రిపురతో జరిగిన టీ20 మ్యాచ్‌లో 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మొత్తం టీ20 క్రికెట్‌లో ఇది ఒక భారతీయ బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన సెంచరీ ఇదే కావడం గమనార్హం. ఉర్విల్ పటేల్ 28 బంతుల్లో సెంచరీ సాధించి 35 బంతుల్లో 113 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.ఉర్విల్ పటేల్ 322.85 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ 12 సిక్సర్లు, 7 ఫోర్లు కొట్టాడు. ఈ రికార్డుతో, ఐపీఎల్‌లో 30 బంతుల్లో సెంచరీ చేసిన క్రిస్ గేల్ రికార్డును ఉర్విల్ పటేల్ అధిగమించాడు. ఇండోర్‌లో జరిగిన ఈ టీ20 మ్యాచ్‌లో, త్రిపుర ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 155/8 పరుగులు చేసింది. త్రిపుర గుజరాత్‌కు విజయానికి 156 పరుగుల లక్ష్యాన్ని ఇచ్చింది. దీనికి సమాధానంగా, గుజరాత్ 10.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 156 పరుగులు చేసి 58 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది.కొన్ని రోజుల తర్వాత, భారత బ్యాట్స్‌మన్ అభిషేక్ శర్మ ఉర్విల్ పటేల్ ఘనతను పునరావృతం చేశాడు. ఉర్విల్ పటేల్ ఘనత తర్వాత, శర్మ డిసెంబర్ 5, 2024న సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీ 2024 టోర్నమెంట్‌లో మేఘాలయపై 28 బంతుల్లో సెంచరీ సాధించాడు. మేఘాలయతో జరిగిన మ్యాచ్‌లో శర్మ 29 బంతుల్లో 106 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతని ఇన్నింగ్స్‌లో 11 సిక్సర్లు, 8 ఫోర్లు ఉన్నాయి. ఈ కాలంలో అతని స్ట్రైక్ రేట్ 365.51గా నిలిచింది.సాహిల్ చౌహాన్ ప్రస్తుతం టీ20 క్రికెట్, టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ సాధించిన ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. జూన్ 17, 2024న, ఎస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్ సైప్రస్‌తో జరిగిన టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో 27 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. చౌహాన్ 41 బంతుల్లో 144 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ ఇన్నింగ్స్‌లో చౌహాన్ స్ట్రైక్ రేట్ 351.21గా నిలిచింది. చౌహాన్ భారత సంతతికి చెందిన ఎస్టోనియన్ క్రికెటర్. చౌహాన్ ఇన్నింగ్స్‌లో 18 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి.ఉర్విల్ పటేల్ ఒక భారతీయ క్రికెటర్. కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్, అలాగే నైపుణ్యం కలిగిన వికెట్ కీపర్. అతను గుజరాత్ తరపున దేశీయ క్రికెట్ ఆడుతున్నాడు.

# 221 పరుగులతో వైభవ్ సూర్యవంశీ శివతాండవం



వైభవ్ సూర్యవంశీ అండర్-19 క్రికెట్ కెరీర్ జోరుమీదుంది. అతను గత సంవత్సరం భారత అండర్-19 జట్టుతో అరంగేట్రం చేశాడు. కానీ, ఇప్పటివరకు ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుతో అతను ఆడిన క్రికెట్ చూస్తే.. అతను సచిన్ టెండూల్కర్, వీవీఎస్ లక్ష్మణ్ వంటి ఆటగాళ్ల మాదిరిగానే కంగారూలతో ఆడటం ఆనందిస్తున్నాడని సూచిస్తుంది. ప్రత్యేకంగా రెడ్-బాల్ క్రికెట్ గురించి మాట్లాడితే, అంటే, మల్టీ-డే మ్యాచ్‌ల్లో చెలరేగిపోతున్నాడు. భారత అండర్-19 జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తోంది. అక్కడ అక్టోబర్ 7 నుంచి ప్రారంభమయ్యే రెండవ మల్టీ-డే మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ పర్యటనలో ఇది చివరి మ్యాచ్ కూడా అవుతుంది.వైభవ్ సూర్యవంశీ మ్యాచ్ గణాంకాలను పరిశీలిస్తే, అతను ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపై తన ఎక్కువ పరుగులు ఎలా సాధించాడో మీకు అర్థమవుతుంది. అంతే కాదు, అతని అత్యధిక సెంచరీలు, అత్యధిక సిక్సర్లు, బహుళ-రోజుల మ్యాచ్‌లలో ఉత్తమ సగటు కూడా ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపైనే ఉన్నాయి.వైభవ్ సూర్యవంశీ తన అండర్-19 కెరీర్‌లో ఐదు మల్టీ-డే మ్యాచ్‌లు ఆడాడు. వీటిలో మూడు ఆస్ట్రేలియా అండర్-19తో, రెండు ఇంగ్లాండ్‌తో జరిగాయి. ఆస్ట్రేలియా అండర్-19తో జరిగిన మ్యాచ్‌లలో, అతను 55.25 సగటుతో 221 పరుగులు చేశాడు. ఇంగ్లాండ్‌పై అతని సగటు 22.50 మాత్రమే.వైభవ్ సూర్యవంశీ తన అండర్-19 మల్టీ-డే మ్యాచ్ కెరీర్‌లో మొత్తం 15 సిక్సర్లు కొట్టాడు. వాటిలో 12 ఆస్ట్రేలియాపైనే వచ్చాయి. అంటే, అతను ఇంగ్లాండ్‌పై కేవలం మూడు సిక్సర్లు మాత్రమే కొట్టాడు. ఈ 12 సిక్సర్లతో పాటు, వైభవ్ ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల్లో 23 ఫోర్లు కూడా కొట్టాడు.వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు మల్టీ-డే మ్యాచ్‌లలో రెండు సెంచరీలు సాధించాడు. రెండూ ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగినవే. అతను ఆ సెంచరీలలో ఒకదాన్ని భారత గడ్డపై తన తొలి ఇన్నింగ్స్‌లోనే సాధించగా, రెండవది ప్రస్తుత ఆస్ట్రేలియా పర్యటనలో వచ్చింది.వైభవ్ సూర్యవంశీ రికార్డును చూస్తుంటే, సచిన్ టెండూల్కర్, వీవీఎస్ లక్ష్మణ్ లాగానే అతను ఆస్ట్రేలియాను ప్రేమిస్తున్నట్లు అనిపిస్తుంది . టెస్ట్ క్రికెట్‌లో ఆస్ట్రేలియాపై సచిన్ టెండూల్కర్ అత్యధిక సెంచరీలు సాధించాడు.

# భారత జట్టు ఎక్కువగా వన్డేలు ఆడే అవకాశం లేదు

- ద్వైపాక్షిక పర్యటనల్లో టెస్ట్‌లు, టీ20లు ఎక్కువ
- వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ లేదు
- అందుకే కెప్టెన్సీ నుంచి రోహిత్ శర్మను తప్పించారు
- దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కీలక వ్యాఖ్యలు

వన్డే ప్రపంచకప్ 2027 ఆడే విషయంపై క్లారిటీ లేకపోవడం తోనే టీమిండియా వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించారని దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ అన్నాడు. ఇది సరైన నిర్ణయమేనని చెప్పిన గవాస్కర్.. భవిష్యత్తులో బ్యాడ్ న్యూస్ వినేందుకు అభిమానులు సిద్ధంగా ఉండాలని హెచ్చరించాడు. అంతర్జాతీయ వన్డేల షెడ్యూల్ నేపథ్యంలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు వన్డే ప్రపంచకప్ 2027 ఆడటం సందేహంగా మారిందని చెప్పాడు.తాజాగా ఓ జాతీయ స్పోర్ట్స్ ఛానెల్‌తో మాట్లాడిన గవాస్కర్.. కోహ్లీ, రోహిత్ వన్డే ప్రపంచకప్ 2025 ఆడాలంటే దేశవాళీ క్రికెట్ ఆడాలని చెప్పాడు. 'వన్డే ప్రపంచకప్ 2025 టోర్నీలో రోహిత్ శర్మ ఆడుతాడో లేదో తెలియదు. ప్రస్తుతం అతను వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు. అంతర్జాతీయ క్యాలెండర్‌ను చూస్తే.. భారత జట్టు ఎక్కువగా వన్డేలు ఆడే అవకాశం లేదు. ద్వైపాక్షిక పర్యటనల్లో ఎక్కువగా టెస్ట్‌లు, టీ20లు ఉన్నాయి.ఏడాదికి 5-7 వన్డేలు మాత్రమే ఆడితే.. ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీకి కావాల్సిన ప్రాక్టీస్ లభించదు. జట్టులో అతని స్థానంపై స్పష్టత లేకపోవడంతోనే శుభ్‌మన్ గిల్‌ను సారథిగా సిద్ధం చేయాలని ఈ నిర్ణయం తీసుకున్నారు. జట్టు ఆలోచనే ఇది. వ్యక్తిగతంగా రోహిత్ చాలా సాధించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ, టీ20 ప్రపంచకప్‌ను గెలిపించాడు. అతని కెప్టెన్సీ గురించి మరో ఆలోచన లేదు. కానీ అతను కూడా ఈ నిర్ణయాన్ని అంగీకరిస్తున్నాడు. ఎందుకంటే మెగా టోర్నీకి ఓ యువ సారథిని సిద్ధం చేయడం కీలకం.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## 'మాస్ జాతర' నుంచి రొమాంటిక్ ట్రీట్..

# కొత్త పాట ప్రోమో విడుదల



మాస్ మహారాజా రవితేజ, యంగ్ సెన్సేషన్ శ్రీలీల జంటగా నటిస్తున్న 'మాస్ జాతర' సినిమా నుంచి మరో అప్‌డేట్ వచ్చింది. సినిమా ప్రమోషన్లలో భాగంగా, చిత్ర యూనిట్ 'హుడియో.. హుడియో' అనే రొమాంటిక్ పాట ప్రోమోను విడుదల చేసింది. ప్రస్తుతం ఈ ప్రోమో సోషల్ మీడియాలో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.ఈ పాట ప్రోమోలోని రొమాంటిక్ బీట్స్, విజువల్స్ యూత్‌ను ఆకర్షిస్తున్నాయి. ముఖ్యంగా, ఇందులో శ్రీలీల లంగావోణీలో కనిపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచి, హేషమ్ అబ్దుల్ వహాబ్‌తో కలిసి ఆలపించిన ఈ పాటకు దేవ్ సాహిత్యం అందించారు. పూర్తి పాటను అక్టోబర్ 8న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. దీంతో అభిమానులు పూర్తి పాట కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.
భాను బోగవరపు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రీకరణ ఇప్పటికే పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో, ప్రమోషన్ల వేగాన్ని పెంచిన చిత్ర బృందం వరుస అప్‌డేట్లతో సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఈ చిత్రాన్ని అక్టోబర్ 31న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.




# నాగశౌర్య కొత్త సినిమా

# బ్యాడ్ బాయ్ కార్తీక్

## టీజర్ విడుదల చేసిన మేకర్స్

నాగశౌర్య ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్' రామ్ దేశినా (రమేశ్) దర్శకత్వం వహిస్తున్నారు. విధి కథానాయిక. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ కథతో దీనిని తెరకెక్కించినట్లు టీజర్ ఆధారంగా అర్థమవుతోంది. నటి పూర్ణ సీరియస్ లుక్‌లో కనిపించగా.. సాయి కుమార్ పోలీస్ పాత్రలో తనశైలిలో డైలాగ్ చెప్పారు. ఛలో సినిమాతో సూపర్ హిట్ అందుకుని బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ వచ్చిన నాగశౌర్య కొంత కాలంగా సైలెంట్ అయ్యాడు. చివరిగా 2023 లో రంగబలి అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఆ సినిమా కూడా యావరేజ్ టాక్ తెచ్చుకుంది. దాంతో సినిమాలకు లాంగ్ గ్యాప్ ఇచ్చేసాడు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా నాగ శౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులని అలరించటానికి వస్తున్నాడు. నూతన దర్శకుడు రామ్ దేశిన దర్శకత్వం వహించిన ఈ సినిమాను ఎప్పుడో ప్రకటించాడు శౌర్య. ఎప్పటినుండో సెట్స్ పై ఉన్న ఈ సినిమా టీజర్ ను ఈ రోజు రిలీజ్ చేసారు మేకర్స్. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటె÷-టంల్గ÷నర్ గా బ్యాడ్ బాయ్ కార్తీక్ టీజర్ ను రిలీజ్ చేసారు. భారీ ÷ట్స్, రొటీన్ డైలాగ్స్ తో నింపేసారు. ఇక చివర్లో వెన్నెల కిషోర్ తో ఎదో కామెడీ అని ట్రై చేసారు. ఓవరాల్ గా చూస్తే బ్యాడ్ బాయ్ కార్తీక్ ఒక రొటీన్ కమర్షియల్ టీజర్ లానే అనిపిస్తోంది. ఈ సినిమాలో సీనియర్ నటుడు సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మరియు శ్రీదేవి విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా తమిల్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ హారిస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు. నాగ శౌర్య కు జోడిగా వీధి హీరోయిన్ గా నటిస్తుండగా వైష్ణవి ఫిలింస్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి ఈ చిత్రాన్ని నిర్మించారు.

# మహానటిలో ఎఎన్నార్ పాత్ర నా అదృష్టం

## నటుడు నాగచైతన్య వెల్లడి

'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని, వాటి నుంచి పాఠం నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. 'నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పానన్నారు. తర్వాత ఆలోచిస్తే ఒక విషయం అర్థమైంది. ఒకవేళ నేను చేయకపోతే వేరే నటుడు ఆ పాత్రలో చేస్తాడు. తాతయ్యగా వేరే వాళ్లు చేయడమంటే నా మనసు అంగీకరించదు. నాకు ఆఫర్ వచ్చాక.. నేనుండగా ఆ పాత్ర మరొకరు చేయడం ఏంటి? అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించానని నాగచైతన్య చెప్పారు.





# మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు సమంత

స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌కి రాబోతున్నారు. హెల్త్ ప్రాబ్లం కారణంగా సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చిన సమంత తర్వాత ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చి తన ప్రొడక్షన్ హౌస్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరిట 'శుభం' మూవీతో నిర్మాతగా తన అడుగులు పెట్టి మొదటి చిత్రం తోనే హిట్ అందుకుంది. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు రాబోతుంది. గతేడాది ఈ మూవీ నుండి విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సమంత గన్, మెడలో తాళి బొట్టు, రక్తంతో నిండిన ముఖంతో ఫుల్ డ్రామా లుక్‌లో కనిపించారు. ఈ లుక్ చూసిన ఫ్యాన్స్ ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందని ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఆ అప్‌డేట్ కోసం సోషల్ మీడియా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు ఈ నెలలోనే 'మా ఇంటి బంగారం' షూటింగ్ ప్రారంభం అవుతుంది అంటూ సమంత స్వయంగా తెలిపారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్. చాలా రోజుల తర్వాత సమంతను మళ్లీ స్క్రీన్‌లో చూడబోతున్నాం అంటూ మురిసి పోతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ వార్త ట్రెండ్ అవుతోంది.



# ఓటీటీ తెరపైకి కిష్కింధపురి



ఈ మధ్య కాలంలో థియేటర్ల దగ్గర సందడి వాతావరణం ఎక్కువగా కనిపించలేదు. చాలా తక్కువ సినిమాలు మాత్రమే 3 రోజుల తరువాత కూడా నిలబడ్డాయి. అలాంటి పరిస్థితుల్లో క్రితం నెలలో ఒకేరోజు విడుదలైన రెండు సినిమాలు, థియేటర్ల దగ్గర తమ జోరు చూపించాయి. అవి ఒకటి 'మిరాయ్' అయితే, మరొకటి 'కిష్కింధకాండ'. ఈ రెండు సినిమాలు కూడా డిఫరెంట్ జోనర్స్ నుంచి వచ్చినవే.సోషియో ఫాంటసీ నేపథ్యంలో వచ్చిన 'మిరాయ్' .. హారర్ టచ్ తో సాగే 'కిష్కింధకాండ' ఈ రెండూ కూడా ఒకే రోజున ఓటీటీ ప్రేక్షకులను పలకరించనున్నాయి. ఈ నెల 10వ తేదీ నుంచి జియో హాట్ స్టార్ లో 'మిరాయ్' స్ట్రీమింగ్ కానుండగా, అదే రోజున 'జీ 5'లో 'కిష్కింధపురి' అందుబాటులోకి రానుంది. బెల్లంకొండ శ్రీనివాస్ కథానాయకుడిగా నటించిన 'కిష్కింధపురి'లో, అనుపమా పరమేశ్వరన్ కథానాయికగా నటించింది. నిజానికి పోస్టర్స్ దగ్గర నుంచే ఈ సినిమా చాలామందిలో ఆసక్తిని పెంచింది. సినిమాకి వెళ్లొచ్చిన వారు కూడా కంటెంట్ ఇంట్రెస్టింగ్ గా ఉందని చెప్పుకున్నారు. 10 రోజులలో ఈ సినిమా 30 కోట్లకి పైగా రాబట్టింది.

# నాగార్జున 100వ సినిమా 'లాటరీ కింగ్' ?

సీనియర్ హీరో అక్కినేని నాగార్జున తన కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోయే 100వ సినిమాను ఎలాంటి ఆర్భాటం లేకుండా ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇటీవలి కాలంలో 'కుబేర', 'కూలీ' వంటి విజయవంతమైన చిత్రాలతో మంచి ఊపు మీదున్న ఆయన, తన వందో ప్రాజెక్టును కూడా సెట్స్‌పైకి తీసుకెళ్లారు. అంతేకాకుండా, ఈ చిత్రానికి 'లాటరీ కింగ్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను దాదాపు ఖరారు చేసినట్లు టాలీవుడ్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది.వివరాల్లోకి వెళితే, తమిళ దర్శకుడు కార్తీక్ దర్శకత్వంలో నాగార్జున 100వ చిత్రం తెరకెక్కుతోంది. ఇది పూర్తిస్థాయి యాక్షన్ అండ్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకోనుంది. నాగార్జున సొంత నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఇప్పటివరకు 'కింగ్-100' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా ప్రచారంలో ఉంది. అయితే, తాజాగా మేకర్స్ 'లాటరీ కింగ్' అనే పేరును ఖరారు చేశారని విశ్వసనీయ సమాచారం. దీనిపై అతి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో అక్కినేని అభిమానులు పండగ చేసుకుంటున్నారు.

